# నూతన జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

ఖమ్మం, మే 03, ప్రభాతవార్త:
జిల్లా కోర్టు భవన సముదాయంలోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి చాంబర్‌లో బదిలీపై జిల్లాకు వచ్చిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి బి.ఎస్.జగన్ కుమార్‌ను జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్స్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ గుప్తాలు పాల్గొన్నారు.




ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 04, మే 2023 16 పేజీలు





# ఘనంగా రేలా రేలా పండుం






భద్రాచలం, ప్రభాతవార్త :
భద్రాద్రి నడి బొడ్డున సాగిన రేలా పండుం బుధవారం ఘనంగా సాగింది. వివిధ ఆదివాసీ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారుల ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) రాష్ట్ర 3వ మహాసభలను పురస్కరించుకొని భద్రాచలంలో నిర్వహిస్తున్న రేలా పండుం

2లో...









# పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు భార్యాభర్తలు

## వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వినీత్

కొత్తగూడెం క్రైం, మే 3 - ప్రభాతవార్త:
నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన మడకం ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లా చింతల్నార్ పీఎస్ పెద్దబోడికెల్ పంచాయతీ భీమాపురం గ్రామానికి చెందిన మడకం సోనా, అతని భార్య మడకం జోగి అలియాస్ వెకో జోగి, అలియాస్ రాధ జిల్లా పోలీసులు 81 బెటాలియన్ సీఆర్‌పీఎఫన, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయారు. ఈ మేరకు బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వినీత్ వివరాలు వెల్లడించారు.

16లో...












# మొదటి రోజు ఘనంగా సాగిన రేలా రేలా పండుం

(మొదటి పేజీ తరువాయి..)

ఆదివాసీ సాంస్కృతిక ఉత్సవాలు బుధవారం సాయంత్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో అంగరంగ వైభవంగా పారంభమయ్యాయి. ఆధునిక కళలు, సంస్కృతికి పునాది ఆదివాసీ సంస్కృతి కళలేనని ప్రముఖ ఆదివాసీ డోలు వాయిద్య కళాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత సకినం రామచంద్రయ్య పేర్కొన్నారు. భూమిపై హక్కులు, గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు, గిరిజన గ్రామాల అభివృద్ధి, గిరిజన ప్రజల యొక్క సంక్షేమం, గిరిజన చట్టాల అమలు, ప్రభుత్వ విధానాల వల్ల గిరిజనులకు ఎదురవుతున్న కష్టాలు, ఇబ్బందులపై భద్రాచలంలో జరిగే తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలో చర్చించి నిర్ణయాలు చేస్తామని, వాటి ద్వారా పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమానికి తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర కన్వీనర్ నేస్రం రాజు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు పాయం రవివర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కారం పుల్లయ్య, టీఏజీఎస్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వజ్జ సురేష్, టీఏజీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సున్నం గంగ, ఆహ్వాన సంఘం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.




# కార్యకర్తలు కారు మీరందరు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు

## వరంగల్ తూర్పు ఆత్మీయ సమ్మేళనంతో మంత్రి వరాల జల్లులు

## సమ్మేళనానికి వేలాదిగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

## ఓటమెరుగని నాయకుడు నన్నపునేని

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు





ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 35వ డివిజన్‌లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, తూర్పు శాసన సభ్యులు నరేందర్ విచ్చేయగా స్థానిక కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీన్ అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు బతుకమ్మలతో బోనాలు ఎత్తుకొని కోలాటాలు, కుర్మ కళాకారుల డప్పు వాయిద్యాలతో బ్రహ్మాండమైన ఊరేగింపుగా సభాస్థలి వరకు పూల వర్షం కురిపిస్తూ మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే నరేందర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ గీసుకొండ వద్ద నిర్మాణం చేపడుతున్న మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో మరికొన్ని కంపెనీలు ఏర్పాటు కానున్నట్లు ఆయన తెలిపారు. వరంగల్ నుంచి టెక్స్‌టైల్ పార్కక వరకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తానని టెక్స్‌టైల్ పార్క్‌కు విధుల్లోకి వెళ్లేందుకు, తిరిగి ఇంటికి సురక్షితంగా చేరుకునేందుకు వీలుగా ఉదయం, సాయంత్రం వరంగల్ నుంచి బస్సులను అందుబాటులోకి తెస్తామని అన్నారు. కార్యక్రమంలో భాగంగా తూర్పు నియోజకవర్గంపై మంత్రి ప్రధానమైన వర్గాలను కురిపిస్తున్నప్పుడు ఎమ్మెల్యే నరేందర్‌తో సహా సభికులు హర్షాద్వానాలు వ్యక్తం చేశారు. అలాగే మీ అభిమాన నాయకుడు, నా తమ్ముడు వరంగల్ తూర్పు నరేందర్ అంటూ ఆప్యాయంగా సంబోధించారు. డివిజన్ స్థాయిలో ఇంత భారీగా జనం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రధానంగా మంత్రి బిజెపిపై ధ్వజమెత్తారు. బిజెపి మాటలు బ్రోకర్ మాటలుగా విరుచుపడ్డారు. వారే ధరలు పెంచి తగ్గించాలంటూ ఆందోళన చేయడం బిజెపి నాయకులకు సిగ్గుండాలని చురకంటించారు. కాంగ్రెస్ ఏనాడో కనుమరుగై పోయిందని ఎద్దేవా చేశారు. తొమ్మిదేళ్ల క్రితం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో తాను, చంద్రబాబునాయుడు, నరేంద్రమోదీ ముగ్గురమే కూర్చొని ఉన్న సందర్భంలో జరిగిన సంభాషణను మంత్రి ఈ సందర్భంగా ఉదహరించారు. అప్పుడే మోది గ్యాస్ ధరల పెంపుపై మాట్లాడుతూ రూ.400 ఉన్న ధరను రూ. 200 చేస్తానని చెప్పారని దయాకర్‌రావు గుర్తు చేశారు. ఆయన ప్రధానమంత్రి పీఠం ఎక్కాక రూ.1200 పైగా ధరను పెంచినట్లు విమర్శించారు. వచ్చే నెలలో కొత్తగా పెన్షన్లను కూడా మంజూరి చేయిస్తున్నట్లు దయాకర్‌రావు పేర్కొన్నారు. నా అభిమాన నాయకులు ఇద్దరే నా 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇద్దరే అభిమాన నేతలు. వారిలో ఒకరు ఎన్టీఆర్ కాగా, మరొకరు కేసీఆర్. పేదోళ్ల తిండి గురించి రూ. 2 కే కిలో బియ్యం పథకం తెచ్చింది ఎన్టీఆర్ అయితే పటిష్టమైన పథకాలతో పేదలకు అండగా నిలుస్తున్నది కేసీఆర్. అలాగే తూర్పులో అభివృద్ధి పట్టుదల మనిషిగా ఉన్న ఎమ్మెల్యే నరేందర్‌ను కూడా కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఎమ్మెల్యే నరేందర్ గృహలక్ష్మి పతకం కింద తూర్పుకు మంజూరైన ఇండ్లు కాకుండా ఇంకా ఎక్కువ సంఖ్యలో కావాలని అడుగుతున్నారని మంత్రిని కోరగా తప్పకుండా నరేందర్‌ని కోరిన విధంగా ఎక్కువ సంఖ్యలో ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి ఒప్పించి మంజూరి చేసినతతని ఎమ్మెల్యే వినతులకు మంత్రి సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ పాలనలో వేలాది మంది ఉపాధి చూపిన వరంగల్ ఉన్న భారీ పరిశ్రమ ఆజంజాహి మిల్లు మూతపడింది. ఇక్కడ ఇప్పుడు పరిశ్రమలు లేకపోవడంతో యువకులకు ఉపాధి కరువైందని మంత్రి దయన్నా! మీరు పెద్ద మనసుతో తూర్పులో రెండు పరిశ్రమలు ఏర్పాటచ్చేలా చూడాలి ఇక్కడి తమ్ముళ్లకు, చెల్లెళ్లకు ఉపాధి కల్పించాలంటూ ఎమ్మెల్యే నరేందర్ మంత్రిని వేడుకోగా అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి వెనువెంటనే సభా వేదికపై మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో పది నుంచి 25వేల వరకు ఉద్యోగాలు కల్పిస్తానంటూ హామి ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే నరేందర్ మంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వివిధ శాఖల చైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కన్నులవిందు చేసిన ఇంద్ర ధనుస్సు

## -లక్ష్మీనగరంలో ఆసక్తిగా తిలకించిన ప్రజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో బుధవారం సాయంత్రం అకస్మాత్తుగా వచ్చిన వర్షం ఆకాశంలో ఇంద్రధనుస్సు ఏర్పడింది. దీంతో ఆ గ్రామస్తులు ఇంద్రధనుస్సును ఆసక్తికరంగా తిలకించారు. సూర్యాస్తమ సమయంలో సంభవించిన ఈ వర్షం పడి వెలసిన సమయంలో సూర్యకాంతి కిరణాలు లక్ష్మీనగరం గ్రామంలో ఇండ్లపై కాంతివంతంగా పడడంతో ఆ దృశ్యాన్ని ఎంతో ఆసక్తికరంగా ప్రజలు తిలకించారు.

# నేడు దుమ్ముగూడెంకు పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి రాక

## -తూరుబాక గ్రామంలో హాజరుకానున్న పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవెలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్‌కుమార్ సుల్తానియా దుమ్ముగూడెం మండలంలో గురువారం పర్యటించనున్నారు. మండల పరిధిలోని తూరుబాక గ్రామపంచాయతీలోని పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన పరిశీలించనున్నారు. అనంతరం తూరుబాక గ్రామంలో ఉదయం జరిగే గ్రామసభలో ప్రిన్సిపల్ సెక్రటరితో పాటు పలువురు ఉన్నతాధికారులు కూడా పాల్గొననున్నారు.

# డయల్ యువర్ ఎస్పీకి విశేష స్పందన




కొత్తగూడెం క్రైం, మే 3 - ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ఆధ్వర్యంలో బుధవారం డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా జిల్లా ప్రజల సమస్యలు, ఫిర్యాదులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 15 మంది బాధితులు తమ సమస్యలు, ఫిర్యాదులను ఎస్పీని సంప్రదించారు. ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలుపుకోలేని వారు నేరుగా ఎస్పీ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేసుకోవచ్చని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గీత కార్మికులకు బీమా కల్పించడం హర్షనీయం

నర్సింహులపేట, మే 3, ప్రభాతవార్త

గీతా కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచకుని ముఖ్యమంత్రి కేసీఆర్ గీతా కార్మికులకు రూ.5లక్షల భీమా కల్పించడం హర్షనీయమని ఎంపిపి టేకుల సుశీలయాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో గీతా కార్మికుల ఆధ్వర్యంలో కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి చింతల కలమ్మ, పిఏసిఎస్ వైస్ చైర్మెన్ బొబ్బ సంజీవరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి వీరస్వామి, విక్రమ్, సీతారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన పొంగులేటి



వైరా, మే03,ప్రభాతవార్త:

వైరా మండలంలో పలు గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలు కుటుంబాలను మాజీ ఎంపి పొంగగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. అదేవిధంగా మండలంలో అకాల వర్షంతో తడిచిన వరి, మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి, మొక్కజొన్న కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, అకాల వర్షంతో నష్టపోయిన పంటలను పరిశీలించిన ముఖ్యమంత్రి కెసిఆర్ పంట నష్టపరిహారం ఇస్తానని హామీ ఇచ్చి రైతులను మోసం చేశారని అన్నారు. పంట నష్టపరిహారం రైతుల అకౌంటులో నేటికి జమ కాలేదని, తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ హామీలకే పరిమితమయ్యారని, రైతు సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని, ఆరుకాలం రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు గురి చేస్తుందన్నారు. రెండు రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా రైతులతో జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, బానోతు విజయబాయి, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కారుణజన్మరాలు రామసీతమ్మ





వైరా, మే03,ప్రభాతవార్త:

పుతుంబాక రామసీతామహాలక్ష్మి కారుణజన్మురాలని వైస్ డిస్ట్రిక్ట్ టు ఎలెక్ట్ నంబూరి మధుసూదనరావు పేర్కొన్నారు. చార్టర్ ప్రెసిడెంట్ పుతుంబాక కృష్ణమూర్తి మాతృమూర్తి, రామసీతమ్మ వర్ధంతి సందర్భంగా గొల్లపూడి వృద్ధాశ్రమంలో వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, స్వీట్లు అందించి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ద్వారా అనేక సేవలందించి పలు పర్మినెంట్ ప్రాజెక్టులకు తోడ్పాటు అందించడమే కాకుండా కోటి రూపాయల విలువైన బిల్డింగ్‌ను సత్యసాయి ట్రస్ట్‌కు అందించి ధాతృత్వం చాటుకున్నారని అన్నారు. చనిపోయిన బ్రతుకుండే విధంగా అనేక సేవలు అందించారని గుర్తు చేశారు. ఆమె సేవాగుణం మరువలేనిదని అన్నారు. అనేక మంది పేద విద్యార్థులను చదివించారని తెలిపారు. ఆమె మన మధ్యలేక ఆమె చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, కన్యధారి అనుమాయమ్మ, చెరుకూరి వాసవి, వృద్ధాశ్రమం నిర్వాహకులు నర్సింహారావు, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి.

-డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సంపత్‌కుమార్.



మణుగూరు, ప్రభాతవార్త క్రైమ్, మే3ః మెడికల్ షాపుల యజమానులు ఔషధ నియంత్రణ నిబంధనలను తప్పకుండా పాటించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఔషధ నియంత్రణ అధికారి సంపత్‌కుమార్ తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని 7 మెడికల్ షాపులను ఆకస్మీక తనిఖీ నిర్వహించారు. మందుల షాపు యజమానులు బిల్లులు లేకుండా మందులు విక్రయించొద్దన్నారు. అదేవిధంగా డాక్టర్ రాసిన చీటి ఉంటేనే మందులు ఇవ్వాలని,మెడికల్ షాపులలో నిషేధిత మందులు విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. లైసెన్స్, రెన్యువల్, మందుల స్టాక్‌ను పరిశీలించారు. నిబంధనలు పాటించకపోతే శాఖ పరంగా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది:రెడ్యానాయక్



డోర్నకల్, మే3, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. వరి, మామిడి, మొక్కజొన్న తదితర పంటలకు ఏకరాకు రూ.10వేల చొప్పున నష్టపరిహారం అందిస్తామన్నారు. రైతులు ఎవరు అద్రైర్యపడోద్దని భరోసా కల్పించారు. పంటలు దెబ్బతిన్న ప్రాంతాలలో అధికారులు పర్యటించి నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు నున్న రమణ, చైర్మన్ వీరన్న, వైస్‌చైర్మన్ కోటిలింగం, మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, ఎంపిపి బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ప్రయోజనాల కోసం ఉద్యమించేది కమ్యునిస్టులే



కురవి, మే3, ప్రభాతవార్త

కార్మికవర్గ ప్రయోజనాల కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు చేస్తున్నది కమ్యునిస్టులేనని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం తట్టుపల్లి గ్రామంలో జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిస్వార్థంగా పేద, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్నామన్నారు. కమ్యూనిస్టులు బలహీనపడ్డ చోట ప్రశ్నించే తత్వం తగ్గి స్వార్థపరుల ఆగడాలు పెరిగిపోతున్నాయని దాంతో పేద బడుగు బలహీన వర్గాలు అన్యాయానికి గురవుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కరణం రాజన్న, పొగుల శ్రీనివాస్‌గౌడ్, పెద్ద వెంకన్న, లక్‌పతి, రమేష్, యాలాద్రి, వెంకన్న, సురేష్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నీటిపారుదలశాఖ వైరా ఈఈగా బాబురావు



వైరా, మే03,ప్రభాతవార్త:

వైరా డివిజన్ నీటిపారులశాఖ నూతన ఈఈగా కొంగర బాబురావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. నీటిపారుదలశాలో జరిగిన బదిలీల్లో భాగంగా ఖమ్మం జిల్లా వైరా డివిజన్ కార్యనిర్వాహఖ ఇంజనీర్ అయిన శ్రీనివాసచార్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు డివిజన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మునుగు జిల్లా నీటిపారుదలశాఖ ఉప ఇంజనీర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కొంగర బాబురావును వైరా డివిజన్ నీటిపారులశాఖ కార్యనిర్వాహణ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టడం జరిగింది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం బదిలీ చేపట్టినట్లు సమాచారం.


## బిర్యాని సెంటర్‌ను ప్రారంభిస్తున్న పొంగులేటి



వైరా, మే03,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీలోని పాత బస్టాండ్ సెంటర్‌లో గల నూతనంగా ఏర్పాటు చేసిన కింగ్ బకెట్ బిర్యాని సెంటర్‌ను మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధికి ప్రజలు తోడ్పడాలని మంచి రుచికరమైన వంటకాలను అందించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని కోరారు. ఈ సందర్భంగా బిర్యాని నిర్వాహకులతో కేక్ కట్ చేశారు. రెస్టారెంట్ నిర్వాహకులైన వట్టికొండ వినీత్, వడ్డే హరీష్‌లను పొంగులేటి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ జైపాల్, కొణిజర్ల ఎంపిపి గోసు మధు, రాజశేఖర్, సైదులు, రహీం తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీపులిగొండ లక్ష్మీనర్సింహాస్వామి వారి కళ్యాణోత్సవం



వైరా, మే03,ప్రభాతవార్త:

వైరా మండలం గొల్లపూడి గ్రామం పొలేమర్లలోని పులిగుట్టపై స్వయంభూ శ్రీపులిగొండ లక్ష్మీనర్సింహాస్వామి వారి కళ్యాణోత్సవం జరుగుతుందని అర్చకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధ్వజారోహణంలో భాగంగా సాయంత్రం 7గంటలకు గరుడ ముద్దలు అందజేయబడునని అన్నారు. ఈ గరుడ ముద్దలు సంతానం లేని దంపతులు ఈ గరుడ ముద్దలను అర్చకుల చేతులపై స్వీకరిస్తే సంతానప్రాప్తి కలుగుతుందని పురాణ ఉవాచ గతంలో కూడా పులిగుట్టపై ఈ గరుడ ముద్దలను భక్తితో స్వీకరించి సంతానం పొందిన దంపతులు కో కొల్లలు అని అన్నారు. కావున సంతానం లేని దంపతులు గురువారం సాయంత్రం అనగా 6గంటలకు పులిగుట్ట వద్దకు దంపతులు తలస్నానమాచరించి విచ్చేసి ధ్వజారోహణం అనంతరం అర్చకులచే ఇవ్వబడే గరుడ ప్రసాదం(గరుడ ముద్దలు) స్వీకరించి సంతాన ప్రాప్తిని పొందాలని కోరారు.

# హైద్రాబాద్‌లోని పబ్లిక్ స్కూల్‌కు గిరిజన విద్యార్థుల ఎంపిక పూర్తి

## -డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి



<u>భద్రాచలం ప్రభాతవార్త:</u> 2023-24 విద్యా సంవత్సరం నాకు గాను హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతపూర్, బేగంపేట నందు ఒకటవ తరగతిలో ప్రవేశమునకు అర్హులైన గిరిజన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించి అభ్యర్థుల తల్లిదండ్రుల సమక్షంలో డ్రా పద్ధతిలో పిల్లలను ఎంపిక చేయడం జరిగిందని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి అన్నారు. బుధవారం పీఎంఆర్సి భవనంలో ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు ఆదేశాల మేరకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతపూర్, బేగంపేట నందు ఒకటవ తరగతిలో ప్రవేశానికి గిరిజన తెగల వారిగా 6 సీట్లకు లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని, దీంట్లో గిరిజన తెగల వారిగా కోయా తెగకు 03, లంబాడ తెగకు 02, ఇతర గిరిజన తెగలకు 01 కేటాయించడం జరిగింది. దీని ప్రకారం కొట్టెం లిఖిత్, తండ్రి దేవాన్‌బాబు, పాయం సిద్ధార్థా, తండ్రి నరసింహారావు, పూనం శ్రావ్య, తండ్రి సామ్రాట్, భూక్య హేమంత్‌కుమార్, తండ్రి వెంకన్న, భూక్య దీక్షిత లహరి, తండ్రి వినోద్‌కుమార్, సోమిని చైత్రవల్లి, తండ్రి నాగేశ్వరరావు ఎంపిక కవాడం జరిగిందని ఆమె తెలిపారు. వీరికి మరల రాష్ట్రస్థాయిలో లాటరీ నిర్వహించి తుది ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ లాటరీ ప్రక్రియ మొత్తం ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా కమిటీ సభ్యులు సమక్షంలో చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం జిల్లా విద్యాశాఖ అధికారి తరపున డిసి ఈబి, సెక్రెటరీ, ఎస్.మాధవరావు, భద్రాచలం ఎంఈఓ సమ్మయ్య, ఏసీఎంవో రమణయ్య, ఏటిడిఓ నరసింహారావు, ప్రధానోపాధ్యాయురాలు ఎస్.వీరకుమారి, పర్యవేక్షకులు ప్రమీల బాయ్, సిబ్బంది సిహెచ్.రమణమూర్తి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



<u>భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:</u> అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ 64 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భద్రాచలం పట్టణంలో ఏఐవైఎఫ్ పతాకాన్ని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువజన సమస్యలపై అఖిల భారత యువజన సమాఖ్య దేశవ్యాప్తంగా రాజీలేని పోరాటం నిర్వహించిందని, దేశంలో విద్య ఉపాధి హక్కుల కొరకు పోరాటం సాగిస్తున్న సంఘం ఏఐవైఎఫ్ అని అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని యువకులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఉద్యోగాలు ఇవ్వకపోగా నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందని అన్నారు. నేడు దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలకు వ్యతిరేకంగా దేశ సమగ్రతకు సమైక్యతకు యువకులు పాటుపడాలని అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో దేశంలో నేషనల్ భగత్ సింగ్ యాక్ట్ అమలు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు యాత్ర చేసి ప్రభుత్వానినన డిమాండ్ చేసిన సంఘం ఏఐవైఎఫ్ అని అన్నారు. రాబోయే కాలంలో నేటి రాజకీయాలకు అనుగుణంగా నిస్వార్థంగా రాజకీయాలకు యువకులు పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ నాయకులు మురాల డానియల్ ప్రదీప్, మారెడ్డి గణేష్, భరణి హరీష్, కొలీపాక శివ, వంకపాటి తిరుపతి, ఆకోజు పృధ్వి, జాగు సాయిరాం, సాయి నాగరాజు, షేక్ అబ్దుల్ ఖాదర్, నగేష్, వింజం సాయి, సిపిఐ నాయకులు అలవాల సీతారామరెడ్డి, అయినాల రామకృష్ణ, లంకపల్లి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా జనచైతన్య బైక్‌యాత్ర

***-4300 కిలోమీటర్లుతో సారపాక చేరిక-నేడు మణుగూరులో రేగా సమక్షంలో ముగింపు***



<u>సారపాక ప్రభాతవార్త:</u> కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ భద్రాచలం నివాసి ప్రకాశ్ చేపట్టిన జనచైతన్య బైకుయాత్ర మార్చి నెల 10న భద్రాచలంలో ప్రారంభమై ములుగు మీదుగా ములుగు, ఉమ్మడి వరంగల్, కరీంనగర్, జగిత్యాల, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట్, గజ్వేల్, మహబూబాబాద్ 15 జిల్లాలు కలుపుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా మీదుగా సాగి బుధవారం సారపాకకు 4300 కిలోమీటర్లకు చేరింది. సారపాక చేరిన బైకుయాత్రకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డితోపాటు పర్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం ప్రకాశ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల మీద చూపిస్తున్న ప్రేమలో కొంతభాగం పేద ప్రజల మీద చూపాలని, రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో పాటు గ్యాస్ ధర పేద ప్రజలకు మోయలేని భారమని అన్నారు. తనవంతు బాధ్యతగా బైకు మీద బోర్డు, గ్యాస్ సిలిండర్, మైకు ఏర్పాటు చేసుకొని కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను గ్రామాల్లో వివరిస్తున్నానన్నారు. సారపాక నుండి అశ్వాపురం మీదుగా సాగిన ఈ బైకు యాత్ర గురువారం ఎమ్మెల్యే రేగా కాంతారావు అధ్యక్షతన మణుగూరులో ముగిస్తున్నట్లు ఆయన అన్నారు.

# కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



<u>సారపాక ప్రభాతవార్త:</u> తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీ కార్మికులకు నెలకు జీతం రూ.1000 పెంచినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ బుధవారం స్వచ్ఛందంగా పంచాయతీ కార్మికులు సారపాక సెంటర్‌లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్, బూర్గంపహాడ్ మాజీ వైసన ఎంపీపీ కొనకంచి బాసంతి దేవి, ఐటీసీ బిఆర్ఎస్ యూనియన్ అధ్యక్షులు సానికొమ్ము శంకర్‌రెడ్డి, బిఆర్ఎస్ యూనియన్ మండల విభాగం అధ్యక్షుడు మర్రి సాంబి రెడ్డి, సారపాక పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి ఏసోబు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలి శ్రీహరి, పట్టణ ఉపాధ్యక్షులు చట్టు ఆంజనేయులు, చుక్కపల్లి బాలాజీ, సుదిపాక ఈశ్వర్, కనుకు వెంకటేశ్వర్లు, పంగి సురేష్, భూక్య కృష్ణ, మణికంఠ, జినుగు దాసు, కృష్ణకుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షంలో రైతులకు శ్రమదానం చేసిన జడ్పీటీసీ



<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u> మండలంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం పడింది. మండల పరిధిలోని పర్ణశాల, పెద్దనల్లబెల్లి, బండిరేవు, చిన్ననల్లబెల్లి, దుమ్ముగూడెం తదితర ప్రాంతాలలో భారీ వర్షం పడింది. దీంతో మిర్చి, వరి వ్యవసాయం చేసిన రైతులు తాము పండించిన పంటలను కళ్ళాల్లో ఆరబెట్టగా అకస్మాత్తుగా వచ్చిన వర్షానికి టార్పాలిన్‌లు కప్పే క్రమంలో పెద్దనల్లబెల్లి గ్రామశివారులో ఉన్న ధాన్యం రాశులు వర్షానికి తడుస్తుండడంతో అటుగా వెళ్తున్న దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ రైతుల ఆరబోసిన ధాన్యం వద్దకు వెళ్ళి రైతులతో పాటు ఆమె కూడా టార్పాల్స్ కప్పి శ్రమధానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో పలువురు రైతులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.




# కొత్తపల్లిలో క్రికెట్ పోటీలు ప్రారంభం





<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u> కేవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న కొత్తపల్లి గ్రామంలో మండల స్థాయి క్రికెట్ పోటీలను రిటైర్డ్ ఏపీపీ, భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం బుధవారం ప్రారంభించారు. కొర్సా వెంకటేశ్వరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ .. ఏజెన్సీలో మారుమూల గ్రామమైన కొత్తపల్లిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని, యువత క్రీడలలో పాటు విద్యలో రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం మొదటి మ్యాచ్ కొత్తపల్లి బీ.టీం వర్సెస్ సీజీ మారాయిగూడెం మధ్య జరగగా, సీజీ మారాయిగూడెం టీం గెలుపొందింది. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ కన్వీనర్ రేసు ఆదినారాయణమూర్తి, సోయం కామరాజు, కల్లూరి జయబాబు, ముర్రం వీరభద్రం, సోందె మల్లుదొర, నూప సీతయ్య, గుండు వెంకటేశ్వరరావు, కొర్సా రామచంద్రయ్య, గ్రామపెద్దలు రేసు లక్ష్మయ్య, కొర్స రమణబాబు, కల్లూరు ప్రసాద్, తదితరులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# తునికాకు బోనస్ విడుదలపై హర్షం ..

<u>దుమ్ముగూడెం, ప్రభాతవార్త :</u>



భద్రాచలం డివిజన్‌కు తునికాకు బోనస్ కింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.30 కోట్లను విడుదల చేయడం సంతోషించదగ్గ విషయమని అఖిల భారత ఆదివాసీ జాతీయ సభ్యుడు కుంజా శ్రీనివాసరావు అన్నారు. సీపీఐ అనుబంధ సంఘమైన తెలంగాణ గిరిజన సమాఖ్య ముఖ్యకార్యకర్తల సమావేశం దుమ్ముగూడెం మండలంలోని పెద్ద నల్లబెల్లి గ్రామంలో బుదవారం జరిగింది. ఈ సమావేశానికి కుంజా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ .. తెలంగాణ గిరిజన సమాఖ్య పోరాట ఫలితంగా అన్ని జిల్లాల్లో కెల్లా భద్రాచలం డివిజన్‌కు ఎక్కువ నిధులు విడుదల అయ్యాయని ఆయన గుర్తుచేశారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం అభివృద్ధికి తెలంగాణ గిరిజన సమాఖ్య రాజీ లేని పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టా నర్సింహారావు, కుంజా లక్ష్మీనారాయణ, తెల్లం శ్రీను, కల్లూరి శ్రీనివాస్, గుండి ప్రదీప్, కల్లూరి వెంకయ్య, కుంజా ఆదమ్మ, కోడి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# బడులను బలోపేతం చేయండి

- ఉపాధ్యాయులతో ఎమ్మెల్సీ 'అలుగుబెల్లి' ముఖాముఖీ - పంచాయితీ కార్యదర్శులకు సంఘీబావం



మధిర,మే3(ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వరంగ విద్యాసంస్థలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఇందుకు ప్రతిఒక్కరం కర్తవ్యంతో పనిచేయాల్సిన అవసరం ఉన్నదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లినర్సి రెడ్డి అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలోని ఎంపిడివో సమావేశమందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయ, అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులు 317జివో సమస్యలు, బదిలీలు, పదోన్నతులు, పాఠశాలల్లో నెలకొన్న పలు సమస్యలను వెల్లడించారు. ప్రయివేటు పాఠశాలలకు ప్రతినిధిగా బట్టాఅంజన్‌బాబు కార్పోరేట్ శక్తుల కబంధహస్తాల నుండి బడ్జెట్‌స్కూల్‌ను కాపాడాలని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ, కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీస్ రెగ్యూలరైజేషన్ అయ్యేందుకు కృషిచేయడంజరిగిందన్నారు. అలాగే జివో 317వలన ఉత్పన్నమయ్యే సమస్యలు, బదిలీలు, ప్రమోషన్ల పై ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళిడం జరిగిందని, త్వరలోనే సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉన్నదన్న అభిప్రాయం వెల్లడించారు. ఈకార్యక్రమానికి జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్, మున్సిపల్‌ఛైర్‌పర్సన్ మొండితోకలత, ఎంపిడివో విజయభాస్కర్‌రెడ్డి, ఎంఇవో వై.ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

జూ.పంచాయితీకార్యదర్శులకు సంఘీబావం : పంచాయితీ కార్యదర్శుల సర్వీస్‌ను రెగ్యూలరైజ్ చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసారు. ఎంపిడివో కార్యాలయం ఎదుట నిరవధికసమ్మె నిరసనదీక్షలు చేస్తున్న శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీబావం ప్రకటించారు. వీరి న్యాయమైన సమస్యల సాధనకై శాసనమండలిలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట టిఎస్ యుటిఎఫ్ నాయకులు ఉన్నారు.

# వెలుగని సెంట్రల్ లైటింగ్

-చీకట్లో ప్రజల తీవ్ర ఇబ్బందులు

-పట్టించుకోని మున్సిపల్ అధికారులు

మహబూబాబాద్, మే3, ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలో గత మూడునెలల క్రితం అంగరంగా వైభవంగా ప్రారంభించిన సెంట్రల్‌లైటింగ్ మూడునాళ్ల ముచ్చటగా తయారైంది. ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి మెప్పు కోసమే హడావిడి చేసి వెలుగని స్థంబాలను ఏర్పాటు చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆనాడు వేసిన స్థంబాలు వెలుగుతున్నాయో లేదో అని కనీసం పట్టించుకున్న నాదుడే లేదని ప్రజలు వాపోతున్నారు. పట్టణంలోని ఇందిరాగాంధీ సెంటర్ నుండి కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్‌లైటింగ్ కోసం నాలుగు పొల్స్ వేయగా అందులో ముందున్న ఒక్క పొల్‌కే కనెక్షన్ ఇచ్చి మిగతా మూడింటిని వదిలేశారు. మూడు నెలలు అవుతున్నా ఇప్పటి వరకు కనెక్షన్ ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పట్టణవాసులు



ఆరోపిస్తున్నారు. అంతేగాక పక్కనే ఉన్న కన్యకాపరమేశ్వరి ఆలయానికి వచ్చే భక్తులు చికట్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సమీపంలో ఉన్న ఆసుపత్రులకు వెళ్లోచ్చేవారు, పక్కనే ఉన్న కూరగాయల మార్కెట్‌కు వెళ్లాలన్నా రోడ్డుపై ఉన్న గుంతలు కనబడక బండ్లు, ప్రయాణికులు జారిపడడం జరుగుతుంది. ఇటీవల కుక్కలు స్వరవివారం చేస్తున్న నేపథ్యంలో రోడ్డుపై చీకట్లో వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. కనెక్షన్ ఇవ్వనప్పుడు అసలు పొల్స్ ఎందుకు వేశారని ప్రజలు చర్చించుకుంటున్నారు. సెంట్రల్‌లైటింగ్ బిల్లులను మొత్తం తిసుకొని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్ధకావడం లేదని వాపోతున్నారు. వీటన్నింటికి కారణం సంబందిత అధికారులేనని బహటంగానే అంటున్నారు. ఇది ఇలా ఉండగా ఇందిరాగాంధీ సెంటర్ నుండి నెహ్రూసెంటర్ వరకు సెంట్రల్‌లైటింగ్ వేసినా అందులో కొన్ని పనిచేయడం లేదు. మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే దీనంతటికి కారణం అని అంటున్నారు. ఇందిరాగాంధీ సెంటర్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్‌లైటింగ్‌లో కూడా కొన్ని వెలుగడం లేదు. ఒక వైపు మహబూబాబాద్ మున్సిపాలిటీని సందరీకరిస్తున్నామని అధికారులు చెప్పారని ఇదేనా సుందరీకరణ అని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంభందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

మున్సిపల్ డిఈ ఉపేందర్ వివరణ: ఈ విషయంపై డిఈ ఉపేందర్‌ను వివరణ కొరగా వెలుగని సెంట్రల్‌లైటింగ్‌ను వెంటనే సంబందిత ఎలక్ట్రిషియన్ ద్వారా మరామత్తులు చేయించి వెలిగేలా చూస్తానని తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు ఎంపీపీ సునీత నాయక్ సంఘీభావం

కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:

కామేపల్లి ఎంపిడివో కార్యాలయం ఎదుట క్రమబద్ధీకరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు ఎంపిపి బానోత్ సునీతరాందాస్‌నాయక్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షురాలు మూడ్ దుర్గాజ్యోతి, కామేపల్లి సర్పంచ్ అజ్మీర రాందాస్‌నాయక్, కెప్టెన్ బంజర సర్పంచ్ గుంపెనపల్లి అనంతరాములు, టేకులతండా సర్పంచ్ భూక్యా అచ్చమ్మ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మూడ్ కృష్ణప్రసాద్, బానోత్ రాందాస్‌లు బుధవారం సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్యదర్శులకు సంఘీభావం తెలిపారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు రాష్ట్ర ప్రభుత్వం



ఇచ్చిన హామీ మేరకు వారిని రెగ్యులర్ ఉగ్యోగులుగా గుర్తించాలని, టైం స్కేల్, కుటుంబంలోయ ఒకరికి కారుణ్య నియమాకానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మెకు వారు పూర్తి మద్దతును ప్రకటించారు.




## కార్యదర్శులకు తెదేపా సంఘీబావం



మధిరటౌన్,మే3ప్రభాతవార్త

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథం డిమాండ్‌చేసారు. బుధవారం స్థానిక ఎంపిడివో కార్యాలయం వద్ద దీక్షలు చేస్తున్న కార్యదర్శుల శిబిరాన్ని సందర్శించి సంఘీబావం తెలిపారు. ఆయన వెంట పార్టీ మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## సిద్ధివినాయక ఆలయ నూతనకమిటి ప్రమాణం



మధిర,మే3ప్రభాతవార్త

మధిర పట్టణంలోని శ్రీసిద్ధివినాయక ఆలయ నూతన కమిటి బుధవారం పదవీప్రమాణస్వీకారం చేసింది. కమిటి ఛైర్మన్‌గా బాణాలశంకరాచారితో పాటు సభ్యులచే దేవాదాయశాఖ అధికారిణి మమత ఈకార్యక్రమాన్ని చేయించారు. ఈకార్యక్రమానికి జడ్పీఛైర్మన్ లింగాలకమల్‌రాజ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిదులు హాజరై నూతనకమిటికి అభినందనలు తెలిపారు.

## నేడు మండలంలో కిసాన్‌సెల్ నేతల పర్యటన

మధిరటౌన్,మే3ప్రభాతవార్త

అకాలవర్షాలకు దెబ్బతిన పంటలను, కళ్ళాలవద్ద తడిసిన మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించేందుకు రాష్ట్ర కాంగ్రెస్‌కిసాన్‌సెల్ అధ్యక్షుడు సుంకట అన్వేష్‌రెడ్డి, జాతీయనాయకులు కోదండరెడ్డి, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళదుర్గాప్రసాద్, మహిళాకాంగ్రెస్ రాష్ట్రనాయకురాలు మల్లునందిని గురువారం మండలంలో పర్యటించనున్నట్లు మండలకమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ తెలిపారు.

## ఎంపీడీవో సిలార్ సాహెబ్ బదిలీ

కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:





మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న షేక్ సిలార్ సాహెబ్‌ను మధిరకు బదిలీ చేస్తూ కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఆయన స్దానంలో మధిరలో ఎంపీడీవోగా పనిచేస్తున్న కుడుముల విజయభాస్కర్‌రెడ్డిని నియమించారు. దీంతో గురువారం ఆయన బాధ్యతలను స్వీకరించనున్నారు.




## పేదింటి ఆడపిల్లలకు వరం కల్యాణలక్ష్మీ పథకం

### - చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వనమా

*కొత్తగూడెం, మే 3 - ప్రభాతవార్త:*



పేదింటి ఆడపిల్లలకు వరం కల్యాణలక్ష్మీ పథకం అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 37 మంది లబ్దిదారులకు రూ.3,70,492 విలువైన చెక్కులను ఆయన అందించారు. సీఎంకేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకం నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని అన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో మొత్తం రూ.30 కోట్ల విలువైన కల్యాణలక్ష్మీ చెక్కులను అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, తహసీల్దార్ శర్మ, కౌన్సిలర్లు పరమేష్ యాదవ్, మోరె రూప, బీఆర్ఎస్ నాయకులు ఎంఏ రజాక్, రావి రాంబాబు, యూసుఫ్, రెవెన్యూ సిబ్బంది, కల్యాణలక్ష్మీ లబ్దిదారులు పాల్గొన్నారు.

## మాలమహానాడు మహిళా గౌరవ అధ్యక్షురాలిగా మాధవీలత

*కొత్తగూడెం టౌన్, మే 3 - ప్రభాతవార్త:*



మాలమహానాడు మహిళా జిల్లా గౌరవ అధ్యక్షురాలిగా రెంటపల్లి మాధవీలత నియమితులయ్యారు. రామవరంలోని జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా అద్యక్షుడు పూల రవీందర్, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్‌ల ఆదేశాల మేరకు ఆమెను నియమించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షుడికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో మహిళా మాలమహానాడు బలోపేతానికి కృషి చేస్తానని, అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅద్యక్షురాలు బడికల పుష్పలత, కుంచె లావణ్య, శ్రీకాంత్, దాసరి అశోక్, హరినాథ్, రాజు, సోమరాజు, మూర్తి, కృష్ణ, రాజేశ్వరరావు, కనకయ్యలు పాల్గొన్నారు.

## కాపుకృష్ణకు పుదీనమాలతో ఘన సన్మానం

*కొత్తగూడెం టౌన్, మే 3 - ప్రభాతవార్త:*



టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపుకృష్ణకు శ్రమశక్తి అవార్డు వచ్చింది. ఈ సందర్భంగా సింగరేణి యువ కార్మికులు పుదీనాతో తయారు చేసిన గజమాల, శాలువతో కాపు కృష్ణ సీతాలక్ష్మీ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూరజ్ , బాలరాజు, అరుణ్, బాహుబలి, తిరుపతి, శేఖర్, సంతోష్, సూరిబాబు, సత్యనారాయణ, మొగిలిశెట్టి నాగేశ్వరరావు, దొమ్మేటి నాగేశ్వరరావు, రాము, సురేష్‌లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఇలాంటి అవార్డులు మరెన్నో తీసుకోవాలని ఆకాంక్షించారు. ఇప్పటి వరకు కార్మికులకు, ప్రజలకు ఎలా సేవ చేస్తున్నారో అదే విధంగా ఎప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుకుంటున్నామని అన్నారు. తనకు ఈ అవార్డు రావడానికి కారకులైన టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, టీబీజీకేఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకట్రావ్, మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగెర్ల మల్లయ్యలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## కిన్నెరసాని నీళ్లు రాక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు

### - సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రాయల శాంతయ్య

*కొత్తగూడెం టౌన్, మే 3 - ప్రభాతవార్త:*



కిన్నెరసాని నీళ్ల రాక మున్సిపాలిటీ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, అధికారులకు మాత్రం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్‌లు అన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... అసలే ఎండాకాలం ఆ పై నీళ్లు రాకపోవడంతో ప్రజలు పడే అవస్తలు వర్ణణాతీతం అని, దానికి తోడు అధికార పార్టీ ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ప్రజల ఇబ్బందులు పట్టించుకోని ప్రతినిధులు ఉండటం కంటే రాజీనామా చేయడం ఉత్తమం అని అన్నారు. ట్యాంకర్ల సదుపాయం కల్పించి వార్డు ప్రజల ఇక్కట్లు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, అరకల కరుణాకర్, కొప్పుల రమేష్, వేలేటి వెంకటేశ్వర్లు, శనగ లక్ష్మణ్, భూక్యా శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్‌వ్యాపారులపై దౌర్జన్యం వెంటనే ఆపాలి

### - సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 3 - ప్రభాతవార్త:*



ఫుట్‌పాట్‌పై వ్యాపారం చేస్తున్న వారిపై దౌర్జన్యం వెంటనే ఆపివేయాలని సీపీఐ పట్టణ సహాయా కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్ అనాననరు. ఎంజీరోడ్‌లో మున్సిపాలిటీ వారు అనవసరంగా ఫుట్‌పాత్‌పై రోజు వ్యాపారం చేసుకునే వారిని ఇబ్బందులకు గురి చేయడం, ఫుట్‌పాత్‌పై అడ్డం వస్తున్న అనే కారణంతో రోజు చాలీచాలని వ్యాపారం చేసుకుంటున్న వారిని రోడ్డుపై వ్యాపారం చేసుకోనీయకుండా చేయడం సరికాదన్నారు. ఇలాంటి చర్యలు చేపడితే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ చారీ, నగేష్‌లు పాల్గొన్నారు.

## చోరీకి గురైన పంచాయతీ ట్రాక్టర్ డోర్

*ఇల్లెందు రూరల్, మే 3 - ప్రభాతవార్త:*

మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీలోని పారిశుధ్య ట్రాక్టర్ డోర్‌ను అపహరించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత నెల 13వ తేదీన జరిగనటువంటి డోర్ చోరీని పంచాయతీ సిబ్బంది సర్పంచ్, కార్యదర్శి గోప్యంగా ఉంచడం జరిగింది. పట్టి పట్టనట్లుగా



వ్యవహరిసునతన్న సర్పంచ్ పంచాయతీ కార్యదర్శుల మధ్య ఉన్నటువంటి మనస్పర్ధల వల్లనే ఇలాంటి సమస్యలు ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తుంది. గ్రామ పంచాయతీ కార్యవర్గ సభ్యులు నిలదీయగా ట్రాక్టర్ డోర్ చోరీ అయినట్లు బయటపడింది. తెలంగాణలో ఏ ్ంచాయతీకి రానటువంటి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు ఒడ్డుగూడెం పంచాయతీకి వచ్చింది. అయితే గట్టిగా నిలదీస్తే పంచాయతీ సర్పంచ్, కార్యదర్శులు ఎవరికి వారు మీరు ఎవరికి ఫిర్యాదు చేసుకుంటారో వారికి చేసుకోండనే పదజాలంతో మాట్లాడుతున్నారు. వీరిపై పంచాయతీరాజ్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

## జేపీఎస్‌లకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం

### - జేపీఎస్, ఓపీఎస్‌లను పర్మినెంట్ చేయాలి

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

*కొత్తగూడెం, మే 3 - ప్రభాతవార్త:*



జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు న్యాయం జరిగే వరకు బీఎస్పీ అండగా ఉంటుందని వారిని పర్మినెంట్ చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వదనద జేపీఎస్, ఓపీఎస్‌లు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం పల్లె ప్రగతి అని కార్యదర్శులతో గొడ్డు చాకిరీ చేయించుకొని పంచాయతీలకు జాతీయ స్థాయి అవార్డులు వస్తే తప్ప గొప్పని చెప్పుకుంటున్న ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పనిచేసిన కార్యదర్శులను విస్మరించడం సరైంది కాదన్నారు. 45 మంది ప్రమాదాలు జరిగి చనిపోయారని, ఉద్యోగ భద్రత లేకపోవడంతో వారి కుటుంబాలు రోడ్డున పడానడయని, వారిని ఎవరు ఆదుకుంటారని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, సాయి, శనిగరపు నిరంజన్‌కుమార్, అల్లకొండ శరత్, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, సునీల్ పాల్గొన్నారు.

## మెరుగైన వేతన ఒపఖ్వందంకై బీఎంఎస్ కృషి

### - కొన్ని సంఘాలు స్వర్ధ ఆలోచనతోనే 11వ వేతన సవరణలో జాప్యం

### - రూ.10.64 కోట్ల లాభాలు సాధించిన మెయిన్ వర్క్‌షాప్ కార్మికులను అభినందించిన బీఎంఎస్

*కొత్తగూడెం, మే 3 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం మెయిన్ వర్క్‌షాప్ కొత్తగూడెంలో పిట్ సెక్రటరీ హన్మంతు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ కార్యదర్శి పి.మాధవ్ నాయక్, జేబీసీసీ మెంబర్ ఎం.ప్రభాకర్‌రావులు పాల్గొని మాట్లాడుతూ... రూ.10.64 కోట్లు లాభాలు సాధించిన మెయిన్ వర్క్‌షాప్ కార్మికులను, అధికారులను బీఎంఎస్ తరపున హృదయపూర్వకఅభినందనలు తెలిపారు. మెయిన్‌వర్క్‌షాప్ కార్మికులు ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ సింగరేణిలోని ఇతర వర్క్‌షాప్‌లకు ఆదర్శంగా ఉండాలని, మనస్ఫూర్తిగా కోరుతూ అభినందించారు. 11వ వేతన సవరణ ఒప్పంద 9వ సమావేశంలో వేగంగా పూర్తి చేయుటకై పురోగతి దిశగా ముందుగా సాగిన చర్చలు కొన్ని సంఘాల స్వార్ధ రాజకీయ కారణాలతో చర్చలను కుట్రపూరితంగా అర్ధాంతరంగా ముందుకు సాగనీయలేదని పేర్కొన్నారు. తదుపరి ఈ నెలలో జరిగే 10వ సమావేశంలో బీఎంఎస్ మెరుగైన ఒప్పందంకై కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగం చందర్, మొగిలిపాక రవి, యాకూబ్, ఇనుపనూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 23వ వార్డులో ప్రజలకు ట్యాంకర్ ద్వారానీటి సరఫరా

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 3 - ప్రభాతవార్త:*



గత కొన్ని రోజులుగా కిన్నెరసానిలో ట్రాన్స్‌ఫార్మర్ కాలి పోవడంతో తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 23వ వార్డు కౌన్సిలర్ వై.శ్రీనివాస్‌రెడ్డి కూలీలైన్ ప్రజలకు ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేశారు. అధికారులు తక్షణమే స్పందించి కిన్నెరసాని పైప్‌లైన్ మరమ్మతులు చేయించి నీటిని అందించాలని కోరారు.

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం చేయూత

నేరేడుచర్లరూరల్ మే 3 (ప్రభాతవార్త)
మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తుందని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆయన బుధవారం నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన చెరువు సంఘం సభ్యులకు నియామకపత్రాన్ని అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి నిరంతరంకృషి చేస్తానని, చేపపిల్లల పంపిణీతోపాటు అవసరమైన రుణాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను నూతన కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు,



నూతనంగా ఎన్నికైన మత్స్యపారిశ్రామిక చైర్మన్ మెరుగు రామయ్య, ప్రధాన కార్యదర్శి సతీష్, ఉపాధ్యక్షులు జానకిరాములు, సహాయ కార్యదర్శి రాములు, కోశాధికారి సంజీవ, కృష్ణయ్య, నర్సయ్య, విజయ్, వినయ్, విష్ణు, వెంకటేశ్వర్లు, నాగరాజు, చంద్రయ్య, సైదులు, నేరేడుచర్ల మత్స్యపారి శ్రామిక చైర్మన్ పేరబోయిన వీరయ్య, బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, సుదర్శన్, ఆకుల జగతయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో కూలీల సంఖ్య పెంచాలి

నేరేడుచర్లరూరల్ మే 3 (ప్రభాతవార్త)



ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచాలని ఎండిఓ శంకరయ్య సూచించారు. ఆయన బుధవారం మండలంలోని వైకుంఠాపురం గ్రామపంచాయితీ పరిధిలో జానల్‌దిన్న గ్రామంలో ఉపాధి హామీ పనులను, మస్టర్లను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ కూలీల నమోదును పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఉపాధి కూలీలకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలన్నారు. ఈకార్య క్రమంలో పంచాయితీ కార్యదర్శి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా లయన్స్‌క్లబ్ సేవలు

నేరేడుచర్లటౌన్ మే 3 (ప్రభాతవార్త)
సమాజంలో అట్టడుగు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికోసం అన్ని వర్గాలలోని నిరుపేదలకు ప్రపంచవ్యాప్తంగా 214 దేశాలలో లయన్స్‌క్లబ్ సేవలందిస్తుందని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తీగల మోహన్‌రావు అన్నారు. ఆయన బుధవారం నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పెంచికల్‌దిన్న గ్రామంలో నిర్వహిస్తున్న కుట్టుమిషన్ శిక్షణకేంద్రాన్ని సందర్శించి నేరేడుచర్లలో పర్యావరణహితమైన జూట్ బ్యాగ్‌లు పంపిణీ చేసి నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు, అనాథ వృద్ధ మహిళలకు బియ్యం, సరుకులు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణహితం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు. నిరుపేదలకు సహాయం అందించడం ప్రతి ఒక్కరికి సంతృప్తినిచ్చే అంశమని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ మైల్‌స్టోన్ అవార్డ్ పొందిన లయన్స్‌క్లబ్ అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డిని, సభ్యులను అభినందించారు. ప్రతి ఒక్కరు తాము సంపాదించిన దానిలో ఎంతో కొంత ఖర్చుపెట్టి సేవలందించాలన్నారు. ప్రతి ఒక్కరు సంతృప్తినిచ్చే లయన్స్‌క్లబ్‌లో సభ్యులుగా చేరి సేవలందించాలని కోరారు. ఉత్తమ సేవలందిస్తున్న నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ సేవలను అభినందించారు. అనంతరం నూతనంగా క్లబ్‌లో చేరినవారికి సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సభ్యులు జిల్లా దశరథ, జోన్ చైర్మన్ బట్టు



మధు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారిజిలకర రామస్వామి, ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, రాచకొండశ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాసరావు, రాచకొండఅంజయ్య, బాలెన సైదులు, బాణావత్ సైదులు, శ్రీనివాసరావు, సుంకరి క్రాంతికుమార్, గంట రంగారెడ్డి, గుండారామ్మూర్తి, చిత్తలూరి పెదసైదులు, మల్లెంపల్లి గురవయ్య, కీత కనకయ్య, చిత్రం విశ్వనాథ్, శ్రీధర్, పావయ్య, దీప్లా, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

### జూనియర్ కార్యదర్శులనుక్రమబద్ధీకరించాలి

మేళ్ళచెరువు మే 3 (ప్రభాతవార్త)



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల గ్రామపంచాయితీల జూనియర్ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ చేస్తున్న సమ్మెకు సిఐటియు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న సిఐటియు జిల్లా నాయకులు వట్టెపు సైదులు మాట్లాడుతూ జూనియర్ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని, వారి కుటుంబాలకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వట్టెపు సైదులు, గుండు సైదులు, నాగేంద్రబాబు, రామకృష్ణ, పవన్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి, రషీద్‌గురవారెడ్డి, రవీందర్‌తోపాటు అన్ని గ్రామపంచాయితీల జూనియర్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

## - ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు


నేరేడుచర్లరూరల్ మే 3 (ప్రభాతవార్త)
నేరేడుచర్ల మండలం ఫత్తేపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్టను అత్యంత వైభవంగా వేదమంత్రాలతో ప్రతిష్ట మహోత్సవాన్ని నిర్వహించారు. హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు విగ్రహ ప్రతిష్టలో పాల్గొనగా వేదపండితులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేదపండితులు ఇరువంటి వెంకటరమణశాస్త్రి, ఇరువంటి సత్యనారాయణశర్మ, ఇరువంటి శ్రీపాదశర్మ, అన్నంభట్ల కిశోర్‌శర్మ, గ్రామపురోహితుడు ఇరువంటి మధుసూదన్‌శర్మలు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి



ఎల్లబోయిన లింగయ్య, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు చింతకుంట్ల సోమిరెడ్డి, గ్రామసర్పంచ్ పాపులు, చిల్లేపల్లి సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి మండల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### అనారోగ్య బారినపడిన పేద ప్రజలకు అండగా సిఎంఆర్ఎఫ్

గుర్రంపోడ్, మే 03, (ప్రభాతవార్త):



ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుర్రంపోడ్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది సిఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 7,33,500 విలువగల చెక్కులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి వజ్జ ధనుంజయ, అధికార ప్రతినిధి సింగం ప్రవీణ్, ఎంపిటిసి చంద్రమౌళి, సర్పంచులు చాడచక్రవర్తి, పోలే రామచంద్రం, కేసాని యాదగిరి రెడ్డి, పద్మా వెంకటేశ్వర్లు, మండల నాయకులు భాషపాక యాదయ్య, వాకిటి చక్రవర్తి, పుట్టపాక, వెంకటేశ్వర్లు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

నేరేడుచర్లటౌన్ మే 3 (ప్రభాతవార్త)
జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి డిమాండ్ చేశారు. బుధవారం నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మె శిబిరాలను సందర్శించి మద్దతు ప్రకటించిన సందర్భంగా మాట్లాడుతూ వివోఏలు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకోసం గత 17 రోజులుగా సమ్మె చేస్తున్న పట్టించుకోవడం లేదని, వీరిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగం పర్మినెంట్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. వారి న్యాయమైన కోర్కెలు పరిష్కరించేంత వరకు సిఐటియు పోరాడుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సిఐటియు నాయకులు కోదాటి సైదులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమశక్తి అవార్డు గ్రహీత కూసనకు ఘన సన్మానం



**కొత్తగూడెం, మే 3 - ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మేడే ఉత్సవాలను పురస్కరించుకొని శ్రమశక్తి అవార్డును కూసన వీరభద్రం మేడే రోజున రవీంద్రభారతిలో కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి కార్మికశాఖ చీఫ్ సెక్రటరీ రాణి కుముద్‌బీన్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శ్రమశక్తి అవార్డు పొందిన కూసన వీరభద్రంకు పీవీకే 5 గని ఉద్యోగులు, అధికారులు, సూపర్‌వైజర్లు గని ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతను ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ... సింగరేణిలో వీరభద్రం గత 32 సంవత్సరాల నుంచి కార్మిక సమస్యల కోసం పోరాడి అనేక హక్కులను సాధించిన ఘనమైన చరిత్రను గుర్తు చేయడం జరిగింది. కారమ్మిక వర్గ దృక్పదమే ఏజెండాగా అనేక ఉద్యమాల్లో కార్మికులు పాలొనగనే విధంగా చేసి పోరాటాలను విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారు. అంతేకాకుండా అనేక పోలీస్ నిర్బంధాలను, పోలీస్ కేసులను ఎదుర్కొని జైలు జీవితం గడపటం జరిగిందని, సింగరేణిలో బొగ్గగని కార్మికుల వేతన ఒప్పందం కోసం జరిగిన సమ్మెలు, కార్మికులకు యాజమాన్యానికి మధ్య వివాదాలు ఏర్పడి నప్పుడు సమస్యను సున్నితంగా పరిష్కరించి పారిశ్రామిక సంబంధాలను మెరుగుపర్చి పారిశ్రామిక ప్రశాంతతను కాపాడి కార్మిక నాయకుడిగా తన బాధ్యతను నిర్వర్తించేవారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, అండర్ మేనేజర్‌లు ఈశ్వరయ్య, కిషోర్, జే.సతీస్, ఓవర్‌మెన్లు కనకారావు, నాగార్జున, మురళి, కృష్ణ, జుబేర్, ఆలీం, ఫోర్‌మెన్ ఈశ్వరయ్య, సకినాల సమ్మయ్య, బోయపాటి నాగేశ్వరరావు, చిరంజీవి, సక్రు, రాంమోహన్‌రావు, కొమ్ము సాంబయ్య, వల్లాల సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం




**పాల్వంచ, మే 3 - ప్రభాతవార్త:** పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ఆవరణలో పంచముఖ ఆంజనేయస్వామివారి 21 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్టించారు. గత రెండు రోజులుగా ఈ ప్రతిష్ట పూజలు జరుగుతున్నాయి. చివరిరోజు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నప్రసాద దాత పసుమరినత రాము - మోహిని దుర్గ కుమారి దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ చారీ, దరుసోజు వైకుంఠనాథ్, ఐటీఐ చారీ, శ్రీపాద సత్యనారాయణ, చింతోజు బ్రహ్మాచారీ, అనుగోజు రామచంద్రయ్య, పెద్దోజు నరసింహాచారీ, బండారు అనంతచారీ, కటుకోజ్వల సత్యనారాయణ, బొల్లోజు పూజానందం, తుమ్మనపల్లి దామోదర్‌చారీ, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పొదెం

### - కొత్తగూడెం బరిలో ఉంటానన్న నాగా సీతారాములు

**చుంచుపల్లి, మే 3 - ప్రభాతవార్త:**



చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీలో టీపీసీసీ మెంబర్ నాగాసీతారాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన నూతన కాంగ్రెస్ కార్యాలయాన్ని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పొదెం వీరయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజలను మోసపూరిత హామీలతో ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ వైఫల్యంపై గొంతు ఎత్తుతున్న కాంగ్రెస్ నాయకులను అక్రమ కేసులు పెట్టి వేదింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీని చూసి భయపడుతోందని అన్నారు. అనంతరం టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, జిల్లాలో కొత్తగూడెం నియోజకవర్గంలో పాటు మిగిలిన నాలుగు నియోజకవర్గాలను కాంగ్రెస్ గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున తాను పోటీ చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి రాజశేఖర్, జెడ్పీటీసీ వెంకటరెడ్డి, మడిపల్లి శ్రీనివాస్, పసుపులేటి వీరబాబు, ఆబీద్, ఎండీ కరీంపాషా, ఫైడ ప్రసాద్, లోశెట్టి నాగార్జున, లక్ష్మణ్, జయప్రకాష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సేవ కార్యక్రమాల విస్తరణ దిశగా జీఎస్ఆర్ ట్రస్టు

### - సభ్యులకు రూ.5 లక్షల ప్రమాద బీమా, స్వయం ఉపాధి
### - కొనసాగుతున్న ట్రస్టు సభ్యత్వ నమోదు



**కొత్తగూడెం టౌన్, మే 3 - ప్రభాతవార్త:** జిల్లాలో డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ట్రస్టు ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను గ్రామ గ్రామానికి విస్తరించేందుకు ట్రస్టు కార్యాచరణ సిద్ధం చేసింది. ఇందులో భాగంగా గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడానికి సన్నద్ధమవుతోంది. ఇదివరకే సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన ట్రస్టు పెద్ద ఎత్తున తిరిగివచ్చిన సభ్యత్వ నమోదు పత్రాల పరిశీలన పూర్తి చేసి గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా చిట్టచివరి గ్రామానికి ట్రస్ట సేవా కార్యక్రమాలు అందేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. ట్రస్టు సభ్యులు ప్రమాదశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు ప్రమాదబీమా, మహిళలకు, ముఖ్యంగా గృహినులకు స్వయం ఉపాధి కల్పన వంటి సౌకర్యాలు అందిస్తుంది. సమాజసేవ చేయాలనే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు గ్రామ ప్రజలు సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, జిల్లాలో ప్రతీ ఒక్కరికీ లబ్ధి చేకూర్చేలా రూపొందించామని హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. గ్రామస్థాయిలో యువకులు, ఉత్సాహవంతులు, అనుభవజ్ఞులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని సేమాజసేవలో సహకరించాలని పిలుపునిచ్చారు.

## విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి



**చంద్రుగొండ, మే 3 - ప్రభాతవార్త:** మండలంలోని రావికంపాడు గ్రామానికి చెందిన ఆనంగి శ్రీను అనే రైతుకు చెందిన ఆవు మంగళవారం మేత కోసం వెళ్లి సాయంత్రం వరకు ఇంటికి రాలేదు. దీంతో సదరు రైతు గ్రామం సమీపంలోని పొలాల్లో వెతుకకగా ఓ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందింది. ఇది చూసిన రైతు లోబదిబో మంటూ విలపించాడు. ఆవు విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వేడుకున్నాడు.





## పంచాయతీ కార్యదర్శులకు సమ్మెకు సేవాలాల్ సేన మద్దతు

**పాల్వంచ, మే 3 - ప్రభాతవార్త:**



జిల్లాలో ఉన్నటువంటి పంచాయతీల కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్ అన్నారు. పాల్వంచలో వారు చేస్తున్న సమ్మెకు బుధవారం ఆయన మద్దతు తెలిపారు. వారు కోని డిమాండ్ల మెరకు వెంటనే పరిష్కరించి రెగ్యులరైజ్ చేస్తూ ఆర్డర్‌ను పాస్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బర్మావత్ హరి నాయక్, భద్రు నాయక్, శ్రీను నాయక్, సురేష్ నాయక్, నవీన్ రాథోడ్, జర్పులా లచ్చు నాయక్, వెంకటేష్ నాయక్, నాగరాజు, హుస్సేన్, బాలు నాయక్‌లు పాల్గొన్నారు.

## 21 అడుగుల పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు



**పాల్వంచ, మే 3 - ప్రభాతవార్త:** పాల్వంచలోని ఇందిరాకాలనీ వద్ద శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో 21 అడుగుల శ్రీ పంచముఖ అభయాంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, మహా అన్నదాన కార్యక్రమం బుధవారం జరిగాయి. టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని పూజలు చేశారు. ఆంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి హాజరు కావడం అదృష్టంగా భావిస్తున్నాని, ధైర్య సాహసాలకు నిదర్శనం ఆంజనేయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు సత్యనారాయణ, నరసింహాచారీ, అనంతచారీ, శ్రీనివాస్‌చారీ, ఆరుద్ర సత్యనారాయణ పాల్గొన్నారు.

## టీవీఎస్‌ను ఢీ కొట్టిన ఆటో - వ్యక్తి మృతి

**లక్ష్మీదేవిపల్లి, మే 3 - ప్రభాతవార్త:**



మండలంలోని బంగారుచెలక ప్రాంతంలోని ఎర్రచెలక మూలమలుపు వద్ద ఓ ఆటో టీవీఎస్ బండిని ఢీ కొట్టిన సంఘటనలో రేగళ్ల గ్రామానికి చెందిన ధర్మరాజుల లాలయ్య (60) అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి... బంగారుచెలక గ్రామంలో పెళ్లి శుభకార్యానికి వెళ్లి వస్తున్న లాలయ్య టీవీఎస్ బండిని ఎదురుగా వచ్చిన ఆటో ఢీ కొట్టింది. దీంతో లాలయ్య కిందపడి చనిపోయాడు. విషయం తెలుసుకున్న ఎస్సై ప్రవీణ్ అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

# రైల్వే బ్రిడ్జి మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**ఖమ్మం,మే 03, ప్రభాతవార్త:**

స్థానిక మయూరి సెంటర్ ఆర్వోబి మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ అన్నారు. బుధవార కలెక్టర్ మయూరి సెంటర్ అర్వోబి మరమ్మతు పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన పనుల విషయమై అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ఓబి మరమ్మతు పనులు చేపట్టి ప్రగతిలో ఉన్నాయని అన్నారు. మెయిన్ బీమ్‌ల, క్రాస్ బీమ్‌ల మరమ్మతులు



జరుగుతున్నాయని తెలిపారు. స్లాబ్ కింద భాగంలో అవసరమైన చోట పనరుద్ధరణ పనులు జరుతున్నట్లు చెప్పారు. బీములకు గ్రౌటింగ్ పనులు 45 కి గాను 21 పూర్తయినట్లు తెలిపారు. అప్రోచ్, ఫుట్ పాత్‌ల నిర్మాణం చేయాల్సి వుందన్నారు. దెబ్బతిన్న భాగాల మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. కూలీల సంఖ్యను పెంచి పనులలో వేగం పెంచాలని, అగ్రిమెంట్ సమయంలోగా పనులు పూర్తి కావడానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, ఖమ్మం ఆర్డీఓ రవీంధ్రనాథ్, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, ఆర్ అండ్ బి ఏఇఇ విశ్వనాథ్, అధికారులు తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జీను మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్, పోలీసు కమీషనర్‌లు

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**



ఖమ్మం జిల్లా కోర్టు భవన సముదాయంలోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఛాంబర్‌లో బదిలీపై జిల్లాకు వచ్చిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జీ బీ.ఎస్. జీవన్‌కుమార్‌ను జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్, పోలీసు కమీషనర్ విష్ణు ఎస్.వారియర్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తాలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## సభను జయప్రదం చేయండి

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**

7న బిఫరోసా సభకు బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి హాజరుకానున్నారని ఈ సభకు ప్రజలు లక్షలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని బిఎస్‌పి. జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు పిలుపునిచ్చారు. బుధవారం తమ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మొట్టమొదటిసారిగా 35 మంది ఎంపీలతో ప్రణబ్ ముఖర్జీ కమిటీ లిఖిత పూర్వక మద్దతు తెలిపి రాష్ట్ర ఏర్పాటుకు బి.ఎస్.పి సంపూర్ణ మద్దతు తెలిపిన ఏకైక జాతీయ పార్టీ బీ.ఎస్.పి అన్నారు. తెలంగాణ భరోషా సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జిలు మేకతొట్టి పుల్లయ్య, పి.సి వీరస్వామి, ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు, జిల్లా కార్యదర్శి అయితగాని శ్రీనివాస్ గౌడ్, మేళ్ల చెర్వు సుభాష్ చంద్రభోష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన నగర మేయర్ నీరజ

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు బుధవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్ మాన్ఫోర్ట్ హై స్కూల్ నందు, 7వ డివిజన్ కేసీఆర్ టవర్స్ నందు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలందరూ కంటి పరీకలు చేయించుకోవాలని, ప్రభుత్వం ఉతంగా అందించే కళ్లద్దాలను అర్హులందరూ పొందాలని కోరారు. ఉతంగా కళ్ళ



ఆపరేషన్ కూడా చేయించబడతాయని తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రాథమికంగా ప్రతి ఒక్కరికి కంటి వెలుగు ద్వారా కంటి పరీకలు చేయాలనే సదుద్దేశంతో భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా సరికొత్త పథకాన్ని కేసీఆర్ రూపొందించి ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చారని తెలియజేశారు. పువ్వాడ అజయ్‌కుమార్ నాయకత్వంలో ఖమ్మం నగరం ఎంతో అభివృద్ధి చెందుతుందని, వారి ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్‌లో ప్రతి డివిజన్‌లో కంటి వెలుగు ఫిబ్రవరి ఏర్పాటు చేసి ప్రజలకు సేవను అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, స్థానిక కార్పొరేటర్లు ఎర్ర గోపి, దొంగల సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు దండగల రాంబాబు, దొంగల తిపతిరావు, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ, రాంబాబు, డాక్టర్ ప్రబంధ, డాక్టర్ సంధ్య రాణి, డాక్టర్ పవన్‌కుమార్, కేసీఆర్ టవర్స్ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కంటి వెలుగు వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### -మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు

**ములకలపల్లి, మే 3 ప్రభాతవార్త :**

ములకలపల్లిలో మంగళవారం కురిసిన అకాల వర్షానికి తడిచిన ధాన్యం, నష్టపోయిన పంటలను మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తడిచిన ధాన్యం, రైతులు నష్టపోయిన పంటలను చూసి ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కల్లాల్లో తడిచిన, ఆరబెట్టిన ధాన్యం ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని, అదేవిధంగా పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆయన కలెక్టర్ అనుదీప్‌తో ఫోన్లో మాట్లాడి నష్టపోయిన రైతుల పంటలకు సర్వే చేయించి నష్టం అంచనా వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తేళ్ల చెన్నయ్యు, నరాటి ప్రసాద్, మౌలాలి, గణపతి, శ్రీను, సత్యనారాయణ, వెంకన్న, చిన



కొండయ్య, పసుపులేటి వెంకటపతి, పూర్ణయ్య, మిరియాల ధర్మారావు, పువ్వాల పవిత్రన్, శ్రీరాముల వెంకన్న, శెనగపాటి వెంకటేశ్వర్లు, గాదె మోహనరెడ్డి, బండి రామిరెడ్డి పాల్గొన్నారు.

## వీవోఏల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలి

### -సమ్మెకు సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకుల సంఘీభావం



**ములకలపల్లి, మే 3 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా సమస్యలు పరిష్కరించాలని, వేతనం పెంచాలని సమ్మె చేస్తున్న వీవోఏలకు సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు బుధవారం సంఘీభావం తెలిపారు. సమ్మెలో పాల్గొని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నూపా భాస్కర్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని, వీవోఏలకు రూ. 26వేలు వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, టీఏ, డీఏ, అలవెన్సులు, యూనిఫామ్స్, హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కల్లూరి కిషోర్, పోతుగంటి లక్ష్మణ్, మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, మండల నాయకులు రాచన్నగూడెం సర్పంచ్ కొర్సా గణపతి, యర్రగొర్ల రామారావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, వగ్గెల వెంకటేష్, ఊకే శివ తదితరులు పాల్గొన్నారు.

**వీవోఏల సమ్మెకు జారె సంఘీభావం..**

వీవోఏలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి జారె ఆదినారాయణ డిమాండ్ చేశారు. బుదధవారం మండల కేంద్రంలో వీవోఏల సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు. సకలజనుల సమ్మెలో వివిధ కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికులు ఆ సమయంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంతగానో కృషిచేశారని, ఆనాడు కేసీఆర్ మీ సమస్యలు పరిష్కరిస్తానని మాట ఇచ్చి రాష్ట్రం ఏర్పడ్డాక, అధికారంలోకి వచ్చాక ఆ మాటను మరిచారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉపసర్పంచ్ శెనగపాటి అంజి, మేకల వెంకన్న, గాదె తిరుపతిరెడ్డి, కీసరి జయరెడ్డి, శెనగపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలి

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**



కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని, పలుమార్లు వచ్చిన అకాల వర్షాలు, ఈదురుగాలుల వల్ల నష్టపోయిన రైతాంగానికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపికెఎస్) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుర్రం అచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం, ఖమ్మం నందు జరిగిన అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుగాలం శ్రమిం రైతాంగం పండిన పంటను నెల రోజులుగా పలుమార్లు కురిసిన అకాలవర్షాలు, ఈదురుగాలులు వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పంట అంతా చేతికి వచ్చే దశలో పడిన ఈ భారీ వర్షానికి కల్లాలలో ఆరబోసిన ధాన్యం, మొక్కజొన్న తడిసిపోయింది. కొన్ని చోట్ల కోతకువచ్చిన వరి, కంకి దశకు వచ్చిన మొక్కజొన్న చేలు నేలవారాయి. పలు దఫాలుగా వచ్చిన ఈ వర్షాలు రైతులకు కష్టాలు మిగిల్చాయి. మొదటి దఫా వర్షాలుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరానికి రూ.10వేలు నష్టపరిహారం ప్రకటించారు. కానీ అవి ఏమాత్రం రైతుకు సరిపోవు అయినా అవి కూడా రైతులకు నేటికి అందలేదు. మిర్చి పంట 33% నష్టం జరిగితే పరిహారం వర్తిసుతనందని అది కూడా తోటలోనే నష్టం జరిగితే పరిహారం అందుతుందని అధికారులు అంటున్నారు. మిర్చిని నష్టపరిహారం జాబితా నుం తొలగించారు. అలాగే పలు దఫాలుగా కురిసిన వర్షాల వల్ల పంట నష్టం తీవ్రంగా జరిగింది. తడిన పంటను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం అధికారులు ప్రకటిస్తున్నప్పటికి ఆచరణలో అమలు జరగడం లేదని అన్నారు. కనుక ప్రభుత్వమే బాధ్యత వహిం పలు దఫాలుగా వచ్చిన వర్షాలు వల్ల జరిగిన నష్టాన్ని తక్షణమే పరిహారం చెల్లించాలని, సమావేశంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు, నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావుచ, మారుతి మల్లయ్య, గంటా శ్రీనివాసరావు, ఎడ్లపల్లి నవీన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులంతా ఐక్యమై ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి

## మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు జాన్



*మణుగూరు, ప్రభాతవార్త, మే3:*

సింగరేణి కార్మికులంతా ఐక్యమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ కార్యాలయం వద్ద 77వ ఐఎన్‌టియుసి వార్షికోత్సవం సందర్భంగా జెండా ఎగుర వేసి మాట్లాడారు. అన్ని రంగాల్లోని కార్మికులు పబ్లిక్ రంగ సంస్థలను కాపాడుకోకపోతే రాబోయే తరం చాలా ఇబ్బంది పడవలసి వస్తోందన్నారు. దేశంలో అతిపెద్ద సంఘమైన ఐఎన్‌టియుసిని కార్మిక వర ్గం బలోపేతం చేసుకున్నట్లయితే, కార్మిక హక్కులను కాపాడుకోగలుగుతామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల ప్రభుత్వ రంగ సంస్థలు మూతపడటమే కాకుండా కార్మిక వర్గం నష్టపోవాల్సి వస్తుందన్నారు. కార్మికులు అంతా కలిసి కట్టుగా పోరాటాలకు సిద్దంగా ఉండాలన్నారు. జనక్ ప్రసాద్ సెక్రటరీ జనరల్, పర్మినెట్ వేజ్ బోర్డ్‌మెంబర్‌గా ఎన్నికైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమల్లో రాజలింగు, పెదనాగయ్య, సహదేవ్, భీమరాజు, భద్రం, వెంకన్న, లక్ష్మీ, నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ సంక్షేమ నిధిపై అవగాహన

*మణుగూరు రూరల్, ప్రభాతవార్త, మే3 :*



మణుగూరు మండల టిఎస్‌యూటిఎఫ్ అధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కుటంబ సంక్షేమ నిధి అవగాహన కార్యక్రమం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు మీరా హుస్సేన్, సీతారామయ్యాలు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో కుటుంబ సంక్షేమ నిధి నిర్వహించబడుతుందన్నారు. సభ్యులలో ఎవరికైనా అత్యవసర ంగా ప్రమాదాలు జరిగితే వారి బాధిత కుటుంబానికి ఈ సంక్షేమ నిధి ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. సభ్యత ్వం పొందడానికి సంఘ సభ్యుడై ఉండాలని, వాయిస్ ఆఫ్ తెలంగాణ పత్రిక చందాదారుడై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షులు విజయలక్ష్మీ, బాలకృష్ణ, టీచర్స్ పాల్గొన్నారు.

# కారోబార్ల కష్టాలు తీరేదెన్నడో ?

*- తక్కువ జీతాలు.. కానరాని గుర్తింపు - డిగ్రీలు చేసినా పారిశుధ్యం పని చేయాల్సిందే. - 5 నుంచి సమ్మెకు దిగుతున్న సిబ్బంది*

*కరకగూడెం, ప్రభాతవార్త:*

కారోబార్ అంటే గ్రామ పంచాయితీకి ఆల్ రౌండర్ ఇంటి పన్నులు, రికార్డుల నిర్వాహన, సమాచారం. జనన మరణాల గుర్తింపు, తాగు నీరు, పారిశుధ్యం, డ్రైవింగ్, మెకానిక్ వీధి దీపాలు ఇలా ఒకటేమిటీ పంచాయితీ పరిదిలో దాదాపు 30కి పైగా విధులు నిర్వహిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రతీ గ్రామ పంచాయతీకి వీరు ఆరోప్రాణంలాంటివారు. అంతటి ప్రాధాన్యమున్న కారోబార్ పంచాయితీ సిబ్బంది తమకు కనీస వేతనాలు. హక్కుల కోసం ఈ నెల 5 నుంచి సమ్మెకు సిద్ధమవుతున్నారు.

**కారోబార్ల పని ఇలా..**

గ్రామ పంచాయితీలో వివిధ పనుల నిర్వాహణకు స్థానికులను గతంలో కారోబార్లుగా నియమించుకుంది. వీరిని పంచాయితీ తీర్మానం ద్వారా విద్యార్హతలు. నైపుణ్యం ఆదారంగా వీరిని చేర్చుకునే వారు. ఉదాహరణకు డిగ్రీపైన చదివిన వారికి బిల్ కలెక్టర్, నిర్వాహణ వంటి పనులు, డ్రైవింగ్, ఎలక్ట్రీషయన్, ప్లంబర్ పని తెలిసిన వారికి అవే ఉద్యోగాలు మిగిలిన వారిని సఫాయి కార్మికులుగా నియమించుకునే వారు. వీరిలో రికార్డుల నిర్వాహణ బిల్లుల వసూళ్ల. సమాచార సేకరణ వంటి రాత పనులు చూసే వారిని కారోబార్‌లుగా మిగిలిన వారిని సిబ్బందిగా పిలిచేవారు. అదే క్రమంలో 2019లో ప్రభుత్వం జూనియర్ పంచాయితీ సెక్రటరీ (జేపీఎస్) లను నియమించుకుంది. అదే సమయంలో ప్రభుత్వం జీవో నెంబర్ 54 విడుదల చేసింది దీని ప్రకారం గ్రామ పంచాయితీలో పనిచేసే సిబ్బందిని మల్టీపర్పస్ వర్కర్(ఎంపీడబ్ల్యుగా) నామకరణం చేసింది. ఏ పని చెబితే ఆ పని చేయాల్సి ఉంటుంది. ప్రతీ గ్రామానికి ఐదుగురు చొప్పున వీరిని నియమించారు. ఒకప్పుడు 2000 నుంచి రూ.3 వేలకు పని చేసిన వీరికి జీవో 51 కారణంగా రూ.8500 చొప్పున వేతనం ఇచ్చేవారు. ప్రతీ 500 వందల మందికి ఒక కారోబార్ ఉండాలన్న నిబందన ప్రతికూలంగా మారింది. వెయ్యి జనాబా ఉన్న గ్రామంలో ఐదుగురు కారోబార్లు ఉందులో కేవలం ఇద్దరికి రూ.8500 చొప్పున ఇస్తారు దాన్నే అంత పంచుకోవాల్సి న దుస్థితి, డ్రైవర్లు, ఎలక్ట్రీషయన్ ప్రమాదవ శాత్తు మరణించిన వారి కుటంబాలకు పరిహారం దక్కడం లేదు. ప్రస్తుతం దాదాపుగా అన్ని గ్రామాల్లో కారోబార్లు జేపీఎస్‌లకు సహాయకులగా వ్యవహరిస్తున్నారు. అలా కుదరని పక్ష్యంలో జీవోనెం 51 ప్రకారం డిగ్రీ, పీజీలు చదివిన సరే డ్రైవింగ్, ప్లంబింగ్, చివరికి సఫాయి కార్మికునిగా కూడా చేయాల్సి న పరిస్థితులు ఏర్పడ్డాయి 30 ఏళ్లుగా సేవలందిస్తున్న తమకు ఎప్పటికైనా మంచి భవిశత్తు దక్కుతందన్న ఆశతో విధులు నిర్వహిస్తున్నారు.

**కారోబార్ల డిమాండ్లు ఇవే..**

గతంలో కారోబార్లుగా వ్యవహరించిన అందరిని జేపీఎస్‌లకు సహాయకులుగా అధికారికంగా నియమించాలి. వీరికి గ్రామ పంచాయితీ కార్యదర్శి హోదా కల్పిస్తూ రూ.21,500 వేతనం అందిచాలి. 500లకు ఒక కారోబార్ కాకుండా గ్రా మ పంచాయిలో ఇష్టఇకే పని చేస్తున్నకారోబార్ల అందరికి రూ.15,500 చొప్పున వేతనం ఇవ్వాలి. కొన్నినెలలగా పెండిగ్‌లో ఉన్నవేతన బకాయిలను వెంటనే చెల్లించాలి జీవో నెం 51కు కారోబార్ల సిబ్బంది సమస్యలకు అనుగణంగా సవరణలు చేయాలి. కారోబార్, సిబ్బందికి పీఎఫ్, ఈఎస్ఐ, పింఛన్ సదుపాయం కల్పించాలి. సిబ్బందిలో ఎవరు ప్రమాదవ శాత్తుమరణంచినా వారికి రూ.10 లక్షల నష్టపరిహార చెల్లించాలి.

**ప్రభుత్వం వెంటనే స్పదించాలి.**

***ఇల్లెందుల పిచ్చయ్య కారోబార్ కరకగూడెం***

ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెం.51 కారణంగా కారోబార్లు, సిబ్బంది అనేక రకాలుగా ఇబ్బదులు పడుతున్నారు. ముఖ్యంగా మల్టీపర్పస్ వర్కర్‌పేరిట అందరిని దాదాపుగా సఫాయి కార్మికులుగా చూస్తున్నారు. విధి నిర్వాహణలో మా ప్రాణాలు పోయినా పరిమారం కూడా అందడం లేదు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా జీతాలు అందించాలి.

**10 ఏళ్ల నుంచి చేస్తున్నా జీతాలు పెగడం లేదు.**

***గుమ్మడివల్లి కృష్ణ కారోబార్ కన్నాయిగూడెం***

ఉమ్మడి పినపాక మండలంలో 10 సంవత్సరాల నుంచి కారోబార్‌గా పని చేస్తున్నా కనీస వేతనం కూడా ఇవ్వడం లేదు. గ్రామ పంచాయితీ అన్ని పనులు తామే చేయాల్సి వస్తోంది. ఇంటి పన్ను, కులాయి పన్నుల వసూలు చేయడంతో పాటు గ్రామంలో ఏ సమస్య వచ్చిన సర్పచ్‌కు, కార్యదర్శికి అసిస్టేంట్‌గా విధులు నిర్వహిస్తున్నాం వేతనం మాత్రం రూ.8,500లు మాత్రం వస్తుంది, రూ.21 వేల వరకు జీతాలు అందించి అసిస్టేంట్ జూనియర్ పంచాయితీ కార్యదర్శి పదోన్నతి కల్పించాలి.

## వెంకయ్య కుటుంబానికి అండగా ఉంటాం

*కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:*

గోపాలపురం కాలనీకి చెందిన కర్లపాటి వెంకటి కుటుంబానికి అండగా ఉంటామనిమండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చుయ్య, సర్పంచ్ అజ్మీరా రాందాస్ నాయక్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబుఅన్నారు. బుధవారం నిర్వహించిన వెంకటి దశదిన కర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటి మృతి తీరని లోటు అన్నారు. వెంకటి మృతి పట్ల సంతాపంను వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గండమాల రమేష్, బొందల వీరభద్రం, ఏర్పుల కృపాకర్, యన్నమాల కృష్ణ, కాలంగి విజయరాజు, గండమాల చందర్‌రావు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొని నివాళులర్పించారు.





## దళితబంధు పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెడతా

*-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా*

*మణుగూరు, ప్రభాతవార్త, మే3:*



అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే క్రిమినల్ కేసులు పెడతానని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడారు. ఇటీవల దళిత బంధు పథకం, గృహలక్ష్మీ రూ.3లక్షలచే నిర్మించే ఇండ్లలకు కొంతమంది దళారుల అవతారమెత్తి నిరుపేద, అమాయక ప్రజల వద్ద నుండి కమిషన్లు రూపంలో డబ్బులు దండుకుంటున్నారని ఫిర్యాదలు అందుతున్నాయన్నారు. అలాంటి వారిని ఉపేక్షించేది లేదని పార్టీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు. ఇకపై ఎవరి సలహాలు, సూచనలు అవసరం లేదని తనే స్వయంగా దళితబంధు, గృహలక్ష్మీ పథకాలను నిరుపేద ప్రజలకు చేరేలా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

## సింగరేణి పారిశుద్ధ కార్మికులకువెయ్యి జీతం పెంపు వర్తింపచేయాలి.

*-ఇఫ్టూ ఆధ్వర్యంలో ఏజీఎం (సివిల్)కు వినతి.*



*మణుగూరు, ప్రభాతవార్త, మే,03:*

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, పంచాయితీలు ఇతర విబాగాల్లో పని చేస్తున్న కార్మికులకు నెలకు వెయ్యి రూపాయలు వేతనం పెంచుతూ ఆదేశాలు జారీ చేశారని అదే తరహాలో సింగరేణి పారిశుద్ధ్య కారి ్మకులకు కూడ వర్తింప చేయాలని జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, మంగిలాల్ ఆధ్వర్యంలో బుధవారం ఏజిఎం (సివిల్)డి. వెంకటేశ్వర్లు కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు, మంగయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీవీకాలనీ రోడ్డు మరమ్మతులు చేపట్టాలి



*మణుగూరు, ప్రభాతవార్త, మే3:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ కూనవరం రైల్వేగేట్ నుండి బొంబాయి కాలనీ మహాత్మగాంధీ బొమ్మ వరకు ఉన్న సింగిల్ రోడ్డును వెడల్పు చేసి మరమ్మతులతో పాటు తారు వేయాలని కాలనీ వాసులు కోరారు. బుధవారం పీవీ కాలనీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఎస్‌డి నాజర్‌పాష మాట్లాడుతూ పీవీ కాలనీ రోడ్డు గుంతల మయంగా అధ్వాన్నంగా ఉందని, ఎన్ని సార్లు ప్రజా త్రినిధులకు, ఆర్‌అండ్‌బి అధికారులకు వినవించుకున్న పట్టించుకోవడం లేదన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యాయని త్వరలో పనులు ప్రారంభిస్తామని చేప్పడమే కాని రోడ్డు పనులు చేసిందిలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అదికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మికులు అంజయ్య, అహ్మద్, శ్రీనివాస్, యాకయ్య, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలో భద్రాచలం 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



*ఆళ్లపల్లి ప్రభాతవార్త:*

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను మే 5,6వ తేదీన జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ బొమ్మల కనకరాజు, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ముసలి రామకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సందిబందం, నడిమిగూడెం గ్రామాలలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర 3వ మహాసభల వాలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన అటవీ విధానం 2019 తర్వాత ఆదివాసులు అడవుల నుండి వెళ్లగొట్టి అటవీ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేటర్లకు దోచిపెడుతుందని వారన్నారు. అదేవిధంగా బిజెపి ప్రభుత్వం దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా మతాల మధ్య చిచ్చు పెట్టి అధికారంలోకి రానివ్వకుండా ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పాలని వారన్నారు. జల్ జంగిల్ అమర నినాదంతో పోరాడిన ఆదివాసీ పోరాట యోధులు కొమరం భీమ్ గిరిజన గ్రామల అభివృద్ధి భూమిపై హక్కుల కోసం పోరాడిన అల్లూరి సీతారామరాజు రాంజీ గొంతు సోయం గంగులు, కుంజ బుజ్జి, సున్నం రాజయ్యల పోరాట స్ఫూర్తితో గిరిజన జాతి అభివృద్ధి కోసం, హక్కుల కోసం టిఏజిఎస్ పోరాడుతుందని అన్నారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఆదివాసీ జాతీయ నాయకులు బృందా కారత్, మాజీ ఎంపీ, అతిథులుగా డాక్టర్ మీడియం బాబురావు, మజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపీ ఖమ్మం తోడసం భీమ్రావు, టీఏజిఎస్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ముఖ్య నాయకత్వం పాల్గొంటున్నదని, కావున ఆదివాసులు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కొమరం పాపారావు, బొమ్మల బాబు, బొమ్మల ఎర్రయ్య, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మినేపల్లిలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

*కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం కొమ్మినేపల్లిలో విద్యుత్ ఓవర్ లోడ్‌ను అధిగమించేందుకు వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు బుధవారం అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. కొత్త లింగాల ట్రాన్స్‌కో ఏడిఈ వైవి ఆనంద్‌కుమార్, ఏఈ ఎన్. శ్రీనివాసులు సారథ్యంలో సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. విలువైన ట్రాన్స్‌ఫార్మర్లను, కరెంటు స్థంబాలను ఏర్పాటు చేసి ఓవర్ లోడును అధిగమించేందుకు మెరుగైన విద్యుత్ అందించేందుకు కృషి చేసినందుకు ట్రాన్స్‌కో ఏడీఈ, ఏఈ, సిబ్బందికి సర్పంచ్ మూడు దుర్గాజ్యోతి, రైతులు, వినియోగదారులు, గ్రామస్తులు, మాజీ సర్పంచ్ మూడు కృష్ణప్రసాద్ నాయక్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

### జూనియర్ పంచాయతీ
## కార్యదర్శుల వంట వార్పు

*పెన్‌పహాడ్, మే 3, ప్రభాతవార్త:*

జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమను పర్మినెంట్ చెయ్యాలని కోరుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద 6వ రోజు వంటవార్పు కార్యక్రమం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయియతీ కార్యదర్శుల సంఘం మండల అద్యక్షులు దరావత్ రమేష్‌నాయక్ మాట్లాడుతూ 2019 మే 11న ప్రబుత్వం తమను నియామకం చేసి మొదట 3 సంవత్సరాలు ప్రోబషన్ కాలాన్ని ప్రకటించి రెగ్యులర్ చేయ్యకుండా మరో సంవత్సరం కాలాన్ని పొడగించి తమకు ఇచ్చిన మాటను ప్రభుత్వం తప్పిందని ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇల్లు జనాభా ప్రాతిపదికన కేటాయింపు జరగాలి




*భద్రాచలం క్రైం ప్రభాతవార్త:*

జిల్లా మాల మహనాడు అధ్యక్షులు అల్లాడి పాల్ రాజు ఆధ్వర్యంలో భద్రాచలం మండలంలోని ఇల్లు లేని నిరుపేదలు స్థానిక ఆర్డిఓకి, తహసిల్దార్‌కి అర్హులైన తమకి డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా మాల మహనాడు అధ్యక్షులు అల్లాడి పాల్‌రాజ్ మాట్లాడుతూ.. భద్రాచలం మండలంలోని ఏఎంసి కాలనీ, మనుబోతుల చెరువు ప్రాంతంలో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన ప్రతి పేదవారికి జనాభా ప్రాతిపదికన కేటాయించాలని, గిరిజనులకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని గ్రామసభలో ప్రకటించడంతో ఎన్నో సంవత్సరాలుగా భద్రాచలంలో నివాసం ఉంటూ, ఇల్లు లేకుండా ఉన్న గిరిజన నేతరులు ఆవేదనకు గురి అయి, గ్రామ సభ వేదికగానే ప్రజలకు, గిరిజన, గిరిజానేతరులు ఘర్షణలకు దిగవలసి వచ్చింది. కనుక ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని అర్హులైన ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు జరపాలని ఆర్డీఓకి, తహసిల్దార్‌కి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. పుల్లమ్మ, ఎం. అనూష, ఎస్. మేరీ, జె. కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం





*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ఏకలవ్య ప్రవేశపరీక్షకు హాల్‌టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోండి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఈ నెల 7వ తేదీన ఏకలవ్య పాఠశాలలో ప్రవేశ పరీక్ష కొరకు ధరఖాస్తు చేసుకున్న విద్యార్థుల హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని దుమ్ముగూడెం ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ వీరస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏకలవ్య వెబ్‌సైట్ నుండి హాల్‌టిక్కెట్‌ను డౌన్ చేసుకుని, ప్రతి విద్యార్థి తమకు కేటాయించిన ప్రతి పరీక్ష కేంద్రాల వద్దకు 30 నిమిషాల ముందుగా హాజరవ్వాలని ఆయన తెలిపారు.

### అనుమతులు లేని
## నిర్మాణాలకు నోటీసులు

*చండూరు,3మే,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపల్ కేంద్రంలో హైస్కూల్ ముందు అనుమతులు లేకుండా చేప డుతున్న నిర్మాణా లకు మున్సి పల్ అధికారులు నోటీ సులు ఇచ్చారు. తక్షణమే స్థూపాల నిర్మాణ దారులు అనుమతి పత్రాలు మున్సిపల్ కార్యా లయంలో అందజేసి అనుమతులు పొందాలని, లేనిఎడల స్థూపాలను తొలగించడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ ఎండి. ఖాజామీనుద్దిన్ హెచ్చరించారు.




## యువతను విస్మరిస్తున్న ప్రభుత్వాలు : నజీర్ అహ్మద్

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను విస్మరించడంతో నిరుద్యోగం పెరుగుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధ తన్జీమ్-ఎ-ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి, మాజీ ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు ఎండి నజీర్ అహ్మద్ అన్నారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 64వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1959లో ఆవిర్భవించిన ఏఐవైఎఫ్ నేటి వరకు వివిధ రాష్ట్రాల్లో విస్తరించి యువతకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రముఖ కళాకారుడు, సినీ ప్రముఖుడు బాల్‌రాజ్ సహాని ఏఐవైఎఫ్ తొలి అధ్యక్షుడిగా, శారదా మిత్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారని తెలిపారు. ఏఐవైఎఫ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ ఛైర్మన్‌గా పీకే వాసుదేవన్‌నాయర్ ఎన్నికయ్యారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు అనేక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తుందని తెలిపారు. యువకులకు ఓటు హక్కు కావాలని నినదించి ఓటు హక్కును సాధించిందని వివరించారు. ఎంప్లాయిమెంట్ కార్యాలయాలు ఏర్పాటు ఉద్యమం చేసి సాధించిన చరిత్ర ఏఐవైఎఫ్‌దేనని తెలిపారు. నేటి పాలకులు యువకులను విస్మరించి నిరుద్యోగంను పెంచి పోషిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత లక్ష ఉద్యోగాలు ఇస్తామన్న కేసీఆర్ నేటికి ఉద్యోగాల కల్పన కలగానే మిగిలిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్ల ఉద్యోగాలు లేక నిరాశ నిస్పృహతో యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పాలకు కళ్లు తెరిచి ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల యందు కంటి వెలుగు కార్యక్రమం దుమ్ముగూడెం సర్పంచ్ ఎం. రాజేష్, ఎంపీటీసీ కొర్సా చిలకమ్మలు బుధవారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి పాఠకులకు తెలిసిందే. గత కొన్ని రోజులుగా దుమ్ముగూడెం మండలంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కాగా దుమ్ముగూడెం గ్రామపంచాయతీలో ఉన్న ప్రజలకు కంటి సమస్యలు పరిష్కరించేందుకు కంటి వెలుగు కార్యక్రమాన్ని వైద్యఆరోగ్యశాఖ అధికారులు బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం గ్రామానికి చెందిన అనేక మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. శరత్, సూపర్‌వైజర్ జీ. డీ. ఎల్. వీ. సాగర్, వైద్యసిబ్బంది పీ. జానకిరావు, ఎస్. సౌజన్య, పీ. కరుణ, వై. ఆదిత్య, పలువురు ఆశావర్కర్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కంటి వెలుగు కార్యక్రమం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్నటువంటి కంటివెలుగు కార్యక్రమము జనవరి 18 నుండి ప్రారంభమై బూర్గంపహాడ్ మండలం పిహెచ్‌సీ ఎంపీ బంజర పరిధిలో బుధవారం నుండి ఎన్. ఎన్. ప్రోలు గ్రామపంచాయతీలో, సారపాక గ్రామపంచాయతీలో గాంధీనగర్ గ్రామంలో, మసీద్ ఏరియాలో నడుస్తుంన్నాయి. కావున ప్రజలందరూ, సారపాక గ్రామపంచాయతీ పరిధిలో గల 18 సంవత్సరాలుపైబడిన ప్రజలందరూ కంటి పరీక్ష చేయించుకొని కళ్ళ అద్దాలు, మందులు ఉతంగా పొందవలసిందిగా కోరడమైనది. ప్రజలందరూ సహకరిం కార్యక్రమాన్ని విజయవతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. స్పందన, డాక్టర్ సాహిత్య, బిపిఎల్ కాంట్రాక్టర్ బసప రమేష్, జి. సంజీవరావు, హచ్ఈఓ రవి, హెచ్. ఎస్. బి. భవాని, హెచ్ఏ. వెంకట్, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కార్యదర్శులను ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ చేయాలి



**కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:**
జూనియర్ పంచాయితీ కార్యదర్శులను ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ చేయాలని మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్

డిమాండ్ చేశారు.కామేపల్లి మండల కేంద్రంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు గత 6రోజులుగా తమను రెగ్యులర్ చేయాలని సమ్మె నిర్వహిస్తున్నారు.పొంగులేటి అనుచరుడు,మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబుయాదవ్ బుధవారం సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు గత 4సంవత్సరాలుగా చేస్తున్న విధులు,వారు గ్రామాలలో చేసిన అభివృద్ధిని ప్రశంసించారు. కార్యదర్శుల సమ్మె వల్లన గ్రామాల్లో పనులు కావటం లేదని,దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ ప్రత్యేక జీవోను జారీ చేయాలని లేని పక్షంలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ ప్రకటించి వారికి అండగా ఉండి ఉద్యమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ ఫత్తే హమ్మద్, ముత్తిబోయిన రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలి



**కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:**
కామేపల్లి మండల కేంద్రంలో క్రమబద్దీకరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు టీఎస్‌టీటీఎఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ బానోత్ వీరునాయక్ బుధవారం సంఘీభావం తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని, టైం స్కేల్, కుటుంబంలో ఒకరికి కారుణ్య నియమాకానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.వారు చేస్తున్న నిరవధిక సమ్మెకు పూర్తి మద్దతును ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సుందర్‌లాల్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంగ్యానాయక్, ఉపాధ్యాయులు హరి, కిషోర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రాంతాలను సందరీకరించాలి



**మహబూబాబాద్, మే3, ప్రభాతవార్త**
రాష్ట్రంలో మున్సిపాలిటీల్లో పట్టణ ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులను చేపట్టి పట్టణాలను సుందరీకరించాలని మున్సిపల్‌శాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్‌కుమార్ అన్నారు. బుధవారం వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షన్, వైకుంతదామాలు, దోబిఘాట్, బస్తి దవాఖానాలు, హరితరం వంటి పనులను త్వరితగతిన పూర్తిచేయాల న్నారు. అధనపు కలెక్టర్ అభిలాషఅభినవ్ మాట్లాడుతూ.. పట్టణ సుందరీ కరణ పోటీలకు సంబంధించిన స్థలాల గుర్తింపును రేపటిలోగా అధికారులు నివేదికలు అందజేయాలన్నారు. మోడల్‌వార్డులను తయారు చేయాలని, పట్టణాల్లో గ్రీనరికి అవకాశం ఉండే స్థలాలను గుర్తించాల న్నారు. పట్టణాలకు దగ్గరగా చూడదగిన స్థలాలను గుర్తించి అవి ప్రజలకు తెలిసేలా సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.

## దమ్మపేటలో ఎఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవం



**దమ్మపేట, మే 3 ప్రభాతవార్త:**
మండల కేంద్రం దమ్మపేటలో అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ 1959 దేశంలో డిగ్రీ చేసిన ప్రతీ ఒక్కరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని, విద్య వైద్యం అందరికి సమానంగా అందాలనే లక్ష్యంగా నీలం, ఎరుపు రంగులను ఎంచుకొని జెండాను రూపొందించి పలు సమస్యలపై రాజీలేని పోరాటాలను ఎఐవైఎఫ్ చేసిందని అన్నారు. కేంద్రం హామీ మేరకు ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలని, నిరుద్యోగ భృతి రూ.5వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దస్తగిరి, తంగెళ్లమూడి శివకృష్ణ, సంకుపాక ధర్మ, దొంగ లక్ష్మినారాయణ, శివన్నారాయాణ, నాగమణి, సమత, జాన్, విజయలక్ష్మి, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీ రూ.600లు ఇవ్వాలి



**అశ్వారావుపేట రూరల్, మే 3 ప్రభాతవార్త:**
ఉపాధిహామీ పథకంలో పనిచేసే వారికి రోజుకూలి రూ.600లు ఇవ్వాలని అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు డిమాండ్ చేశారు. బుదవారం జిల్లా కమిటి పిలపు మేరకు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఉపాధిహామీ పథకంలో నెలకొన్న సమస్యలపై తహశీల్దార్ విల్సన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఉపాదిహామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని, నిధులు తగ్గిస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్రం ఉపాధిహామీ కూలీలకు కొలతలతో పని లేకుండా రూ.600ల రోజు కూలీ ఇవ్వాలని, 200ల రోజుల పనిదినాలు కల్పించాలని, సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, ఉపాధిహామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో విద్యుత్ వారోత్సవాలు



**అశ్వారావుపేట టౌన్, మే 3 ప్రభాతవార్త:**
విద్యుత్ వారోత్సవాలు సందర్భంగా అశ్వారావుపేట సబ్ డివిజన్ పరిదిలో పనిచేస్తున్న విద్యుత్ అదికారులు, సిబ్బంది బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా భద్రాద్రి కొత్తగూడెం ఎస్సీ రమేష్ పాల్గొని విద్యుత్ భద్రత, విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ టి శేషాద్రి, అశ్వారావుపేట సబ్ డివిజన్ ఎడి వెంకటేశ్వర్లు, ప్రొటక్షన్ ఎడి రవి, ఎఇలు, సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## టన్ను పామాయిల్ ధర రూ.14,205లు

**అశ్వారావుపేట రూరల్, మే 3 ప్రభాతవార్త:**
మే నెలకు గాను టన్ను పామాయిల్ ధరను నిర్ణయిస్తూ ఆయిల్‌ఫెడ్ అదికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మే నెలకు గాను టన్ను పామాయిల్ ధర రూ.14,205లుగా ప్రకటించారు. గత నెల రూప.13,943లు ఉండగా స్వలంగా రూ.262లు పెరిగింది.




## అయ్యప్ప ఆలయ చైర్మన్ గా పసుమర్తి రామభద్రం

**దమ్మపేట రూరల్ ,మే 3 ప్రభాతవార్త :**



స్థానిక పట్టణకేంద్రంలో ఉన్న అయ్యప్పస్వామి ఆలయకమిటీ చైర్మన్‌గా పట్టణానికి చెందిన పసుమర్తి రామ భద్రరావు ఏకగ్రీవంగా నియామకం అయ్యారు. ఈ మేరకు బుదవారం మాజీ చైర్మన్ పోతినేని శ్రీరామ వెంకట రావు చేతులుమీదుగా భాద్యతలు స్వీకరించారు. నూతన చైర్మన్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా జరిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో గొర్రెగుట్ట శ్రీ లక్ష్మీనరసింహా ఆలయకమిటీలో ప్రముఖ పాత్ర వహించామన్నారు. ప్రస్తుతం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆ కాలంలో ఆలయ అబివృద్దికోసం పాటుపడ్డానని తెలిపారు. అదేవిదంగా ఇక్కడ అయ్యప్ప స్వామివారి ఆలయ అబివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పట్టణ ప్రముఖుల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు , గ్రామస్థులు, ప్రముఖులు వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు,పారుపల్లి వీరభద్రరావు, మోండా షోరూమ్ మోహన్, ఉపసర్పంచ్ దారా యుగంధర్, కక్కిరాల విజయదుర్గా ప్రసాద్, పివి సుబ్బారావు, శ్రీరాముల నర్సింహాచారి స్వామి,తదితరులు ఉన్నారు.

## తాటిసుబ్బన్నగూడెంలో ప్రతిష్ఠా వేడుకలు



**దమ్మపేట, మే 3 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని తాటిసుబ్బన్నగూడెం గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి, బొడ్రాయి ప్రతిష్ఠా వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. రెండవ రోజు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు దంపతులు పూజల్లో పాల్గొనడం జరిగింది. కాగా నేడు అనగా గురువారం ప్రతిష్ఠావేడుకలు వైభవోపేతంగా జరగనున్నాయని, భక్తులకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని భక్తులు అదిక సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రత్యేకంగా ఆహ్వానించారు.

## నీరా కేఫ్‌ను సందర్శించిన గౌడ సంఘ నాయకులు



**దమ్మపేట, మే 3 ప్రభాతవార్త:**
గీత వృత్తిదారుల ఆత్మగౌరవం నిలిపేలా హైదరాబాద్ నగరంలో అత్యంత విలువైన నక్లెస్ రోడ్‌లో నిర్మించిన నీరాకేఫ్‌ను మండల గౌడ సంఘ నాయకులు పలువురు సందర్శించారు. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన గౌడ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఎక్సైజ్ అధికారుల మధ్య రాష్ట్ర మంత్రులు డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు ఈ నీరాకేఫ్‌ను ప్రారంభించారు. నీరా మీద అపోహలు పని లేని వారు సృష్టించినవి అని ఈ నీరా పూర్తిగా సైంటిఫిక్ ద్వారా నిరూపించిన ఆరోగ్యవంతమైన వందశాతం ఆల్కహాల్ లేని సురక్షితమైన పానీయం అని ప్రెస్ మీడియా వారికి నీరా తాగమని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమానికి దమ్మపేట పంచాయతీ సభ్యులు యార్లగడ్డ శ్రీనివాసరావు, గీత ఆర్మికులు మిడతా లక్ష్మినారాయణ, యార్లగడ్డ సూరి, కాసాని నాగప్రసాద్, పానుగంటి లక్ష్మణ్‌గౌడ్, చిలకబత్తుల ఏసు, యార్లగడ్డ ఏసు, కాసాని మంగేశ్వరావు, వంగల రాంబాబు పాల్గొన్నారు.

# సీరియల్‌లా కొనసాగుతున్న సంక్షేమ పథకాలు

*-మండలంలో రూ. 20 కోట్ల 40 లక్షలకు పైగా చెక్కుల పంపిణీ*
*-బంగారు తెలంగాణ లక్ష్యంగా బిఆర్ఎస్ పాలన*
*-రూ. 89 లక్షలకు పైగా లబ్దిదారులకు చెక్కుల పంపిణీ*

**కారేపల్లి, ప్రభాతవార్త, మే 3**

తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు టివి సీరియల్‌లా కొనసాగుతున్నాయని, బంగారు తెలంగాణ లక్ష్యంగా కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పాలన దూసుకుపోతుందని వైరా



శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ అన్నారు. కారేపల్లిలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎంఆర్‌ఓ శ్రీనివాస్ అధ్యక్షతన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ. 89 లక్షలకు పైగా చెక్కులను పంపిణీ చేసారు. అదేవిధంగా కారేపల్లికి చెందిన ఏడుగురు ఎస్సీ, బిసి లబ్దిదారులకు 58,59 జీవో ప్రకారం చేసి ఇళ్ల స్థలాల పట్టాలను ఎంఎల్‌ఏతో పాటు డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం అందజేసారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ సింగరేణి మండలంలో ఇప్పటివరకు రెండువేల మందికి పైగా లబ్దిదారులకు రూ. 20కోట్ల 40లక్షల 36వేల 408 లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అనేక కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మూడవసారి అధికారంలోకి తీసుకవచ్చి ఋణం తీర్చుకోవాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలిస్తే ఎంత ప్రగతి సాధించామో అర్థం అవుతుందన్నారు అన్ని వర్గాల ప్రయోజనాన్ని ఆశించి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. పరిపాలన నిర్వహణ కార్యాలయాల ఏర్పాటులో



పెనుమార్పులు వచ్చాయని దీనికి అనుగుణంగా 33 జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయాలను ఏర్పాటుచేసుకోవడంతోపాటు ఇటీవల నూతనంగా ప్రారంభించిన అంబేద్కర్ సచివాలయానికి అనుసంధానికి మార్పటం గర్వకారణం అన్నారు. ప్రతి తెలంగాణ బిడ్డ ఆత్మగౌరవంతో బతికేలా బిఆర్ఎస్ పాలన కొనసాగుతుందన్నారు. తెలంగాణ బిడ్డలు అనుభవిస్తున్న కష్టసుఖాలను స్వయంగా చూసిన తరువాత వాటికి అనుగుణంగా నేడు పరిపాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నో పథకాలు ఇతర రాష్ట్రాలలో అమలు కావడం లేదన్నారు. నేడు రైతులకు ప్రయోజనం చేకూర్చే సాగునీటి ప్రాజెక్టులనిర్మాణంతో పాటు రైతుబీమా,రైతుబంధు వంటి పథకాలు రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చాయన్నారు. రాబోయే రోజుల్లో కల్యాణలక్ష్మీ చెక్కులను వివాహ సమయంలో పెళ్లి పీటలమీదనే అందచేసేలా ప్రభుత్వ పనితీరు ఉంటుందన్నారు. బడుగు బలహీన కులమత ప్రాంత బేధాలు లేకుండా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన జరుగుతుంటే ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితమన్నారు. నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. భర్తలు కోల్పోయిన వారు గౌరవ ప్రదంగా జీవించేలా ఆసరా పింఛన్లను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ రైతుబంధు వంటి పథకాలు దేశంలో ఎక్కడా అమలు జరగటం లేదన్నారు. వైరా నియోజకవర్గంలో ఎంఎల్ఏ సహకారంతో కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కేంద్రం రాష్ట్రానికి ఆర్థికంగా సహకరించకపోయిన ప్రభుత్వం బంగారు తెలంగాణ దిశగా పనిచేస్తుందన్నారు. మిషన్ భగీరథ వంటి పథకాలను అమలుచేసి రాష్ట్ర



వ్యాప్తంగా తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటి మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, తోటకూరి పిచ్చయ్య, బత్తుల శ్రీనివాసరావు, అజ్మీర వీరన్న, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు బానోతు పద్మావతి, జమామసీదు కమిటి చైర్మన్ మునీరుద్దీన్, బిసి సెల్ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, షాదీఖానా చైర్మన్ ఎస్‌కె షఫీ, ఎంపిటిసిలు శివరాత్రి పార్వతీ అచ్చయ్య, భూక్యా సోనీ జామ్లా నాయక్, ధర్మసోతు శంకర్, రమేష్, సర్పంచ్‌లు భాగ్యనగర్‌తండా సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్, హలావత్ ఇందిరాజ్యోతి, పాతకమలాపురం సర్పంచ్ గుగులోతు పద్మామంగ్యానాయక్, సక్రునాయక్, అజ్మీర నాగేశ్వరరావు, బానోతు బన్సీలాల్ ఎట్టి రజనిరామారావు,నాయకులు జాలా సాంబ, భాస్కర్‌నాయక్, తోటకూరి రాంబాబు, బానోతు వీరన్న (చక్రం), జూపల్లి రాము, ఆదెర్ల రామారావు, బిందె రమేష్, బానోతు కోటి, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## మహిళల ఆరోగ్య పరిరక్షణకే న్యూట్రిషన్ కిట్లు



**కారేపల్లి, ప్రభాతవార్త, మే 3**

రాష్ట్రంలో మహిళల ఆరోగ్య పరిరక్షణకే ముఖ్యమంత్రి కెసిఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల శ్రీనివాసరావు అన్నారు. కారేపల్లిలో బుధవారం జరిగిన కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 6లక్షల 84వేల మంది గర్భిణీ స్త్రీల కోసం విటమిన్లు, ప్రోటీన్లుతో కూడిన న్యూట్రిషియన్ల కిట్లను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు నేడు ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యసేవలు అందించే క్రమంలో అధునాతన పరికరాలు అందుబాటులోకి వచ్చాయని, ఎలాంటి రోగానికైనా నేడు ప్రభుత్వ ఆసుపత్రిలలో వైద్యం అందిస్తున్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పోడు సాగుదారులకు పట్టాలు అందజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత పార్టీ నాయకులు,కార్యకర్తలపై ఉందన్నారు వైరా నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులు తీసుకవచ్చి ఎంఎల్ఏ రాములునాయక్ నిరాటంకంగా పనులు పూర్తిచేస్తున్నారన్నారు. సింగరేణి మండలంలో కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు పూర్తవుతున్నాయన్నారు. ఎంఎల్ఏ రాములునాయక్‌ను మరోసారి గెలిపించుకోవాల్సి బాధ్యత ప్రజలపై ఉందన్నారు.

## కార్యదర్శుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు




**కారేపల్లి, ప్రభాతవార్త, మే 3**

ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరవధికసమ్మె కొనసాగిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం సంఘీభావం తెలిపారు. రాష్ట్ర మహిళా పిసిసి ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల



మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలనే న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు అసెంబ్లీసాక్షిగా ఉద్యోగులకు భద్రత కల్పిస్తామని పేస్కేలు వర్తింపచేస్తామని చెప్పిన మాటలు నీటిపై బుడగల్లా మారాయని అన్నారు. కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్‌పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దారావత్ భద్రునాయక్, పోలగాని శ్రీను, తారాచంద్, భద్రు తదితరులు పాల్గొన్నారు

### ఎన్డీ చంద్రన్న వర్గం మద్దతు

పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు ఎన్‌డి చంద్రన్న వర్గం మండల కమిటి సంపూర్ణ మద్దతు తెలిపారు బుధవారం దీక్షా శిబిరంలో మండల కార్యదర్శి గుగులోతు తేజానాయక్ మాట్లాడుతూ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో రావుల నాగేశ్వరరావు, సత్తిరెడి, సక్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చీమలపాడు బాధితులను పరామర్శించిన ఎంఎల్ఏ



**కారేపల్లి, ప్రభాతవార్త, మే 3**

సింగరేణి మండలం చీమలపాడులో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సిలిండర్ పేలిన ఘటనలో గాయాలపాలైన బాధిత కుటుంబాలను బుధవారం వైరా ఎంఎల్ఏ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు బిఆర్ఎస్‌పార్టీ మండల ఉపాధ్యక్షురాలు వప్పుల నిర్మల చీమలపాడు ఘటనలో షాక్‌కు గురై మాటలు రాక అనారోగ్యం పాలయ్యారు. ఎంఎల్ఏ వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం గేటు కారేపల్లికి చెందిన ఓ దినపత్రిక విలేకరి తేళ్ల శ్రీనివాస్ గాయపడి ఇంటివద్ద చికిత్స పొందుతుండగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు ఇరువురు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు అనంతరం బిఆర్ఎస్‌పార్టీ నాయకులు ఇంటివద్ద తేనేటి విందులో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల సత్యనారాయణ, పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, అడ్డగోడ అయిలయ్య, అజ్మీర వీరన్న, విలేకరులు కొండపల్లి వెంకటేశ్వర్లు, కొత్తూరు శ్రీనివాస్‌రావు, భీమవరపు శ్రీనివాసరావు, ఏపూరి లక్ష్మీనారాయణ, నరేష్, చిన్ని ప్రవీణ్, పగడాల నాగేశ్వరరావు, ముక్కా వెంకటేశ్వర్లు, పాలిక శ్రీనివాస్, సురేష్, పాల్గొన్నారు.

## ఇంటికెళ్లి కంటి వెలుగును ప్రసాదించిన సిబ్బంది



**వైరా, మే03,ప్రభాతవార్త:**

వైరా మండలం వల్లాపురం గ్రామంలో కంటి శిబిరానికి రాలేని నడవలేని స్థితిలో ఉన్న వారికి ఇంటికెళ్లి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన కళ్లద్దాలు అందించిన కంటి వెలుగు నిర్వాహకులు లయన్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు ఆప్తాలమిస్ట్ పుంద్రు శ్యామ్‌బాబు, డాక్టర్ నల్లమల బాందవి చౌదరి గ్రామంలో వారి ఇంటికెళ్లి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోట నాగలక్ష్మి మాట్లాడుతూ నా ఆర్థిక పరిస్థితి లేక కంటి పరీక్షలు చేయించుకోలేక పోయానని బుధవారం వైద్య సిబ్బంది వచ్చి నాకు కంటి వెలుగు ప్రసాదించిన డాక్టర్ శ్యామ్‌బాబుకు డాక్టర్ బాందవిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దగ్గర చూపులేక బైబిల్ చదవలేకపోయామని పంది ప్రసాద్, కోట ముత్యాలు, యంగ్రాతి మంగమ్మ తెలియజేశారు. కంటిచూపుతో మాకు ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెముచ్చు జయరాజు, ఏఎన్ఎం అరుణ, ఆశా వర్కర్ నాగమణి, ఏఎన్ఎం బేబిరాణి, హెల్త్ ఆఫీసర్ నాగలక్ష్మి, డిఈవో కిరణ్‌కుమార్, పద్మావతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే గారు ఆచూకి చెప్పండి ?

## పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

*సత్తుపల్లి, మే 03, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గంలోని యావత్ రైతాంగం కల్లాల్లోకి తీసుకొచ్చిన ధాన్యం గాలిదుమ్ము, అకాల వర్షం మూలంగా తడిచి తల్లడిల్లిపోతున్న రైంతాంగాన్ని ఆదుకునేదిపోయి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విదేశీ యాత్రలో విహార యాత్రలు చేస్తున్నారని, రైతులు పడుతున్న బాధలు ఎమ్మెల్యే సండ్రకు తెలియజేయాలని సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో సిఐ టి. కరుణాకర్‌కు బుధవారం టిపిసిసి జనరల్ సెక్రటరీ పోటూరి మానవతారాయ్, ఐఎన్‌టియుసి



సెంట్రల్ సెక్రటరీ రావి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దేశిరెడ్డి సత్యనారాయణ రెడ్డిలు ఫిర్యాదు చేశారు. అకాల వర్షంవల్ల సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి కల్లాల్లో కుప్పలు, తెప్పలుగా పోసిన ధాన్యం అధికారులు కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ధాన్యం తడిచి ముద్దయిందని రైతులు ఇంటిల్లపాది పుట్టెడు దుఖం:తో కాలం వెల్లదీస్తున్నారని, వీరి బాధలు పట్టించునే నాధులే కరువయ్యారని వారు అన్నారు. ఇలాంటి కష్టకాలంలో రైతులకు అండగా ఉండాల్సిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విహారయాత్రల పేరుతో విహరిస్తూ ఉండటం సరైంది కాదని వారు అన్నారు. ఎమ్మెల్యేగారు ఎక్కడున్నారో కనుక్కొని రైతులు పడుతున్న కష్టాలను ఆయన దృష్టికి తీసకెళ్లాలని సిఐ కరుణాకర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ నాయకుల ఐ. కృష్ణ, ఎంపి ఫజల్ రహెమాన్ బాబా, కంభంపాటి కాంతారావు, కొమ్మేపల్లి షేక్ బాజి, పసల ఏడుకొండలు, బెల్లంపల్లి ఏడుకొండలు, ఎం. ప్రసాద్‌యాదవ్, అరపత్య పాషా తదితరులు పాల్గొన్నారు.

# "దళిత బంధు"లో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా బయటపెట్టండీ

*సత్తుపల్లి, మే 03, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులను ఉద్దరించాలని ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం కొందరు ఎమ్మెల్యేలకు బంగారు బాతు గుడ్డుగా తయారైందని, ఇటీవల సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ అట్టి ఎమ్మెల్యేలను చివాట్లు పెట్టడం జరిగిందని, ఆ ఎమ్మెల్యేల చిట్టా బయట పెట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము బాష పిలుపు మేరకు సత్తుపల్లి తహసీల్దార్ టి. శ్రీనివాసరావుకు జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాదగుల చిన్ని కృష్ణ, బీజేపీ మండల మరియు పట్టణ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, ఆచంట నాగస్వాముల



ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడతూ సిఎం కేసీఆర్ స్వయాన తమ పార్టీ ఎమ్మెల్యేలు ఒకొక్క యూనిట్‌కు రూ. 3లక్షల కమిషన్ వసూల్లు చేశారని, ఇటీవల ప్రతినిధుల సమావేశంలో పేర్కొనడం జరిగిందని వారు అన్నారు. ఎమ్మెల్యేలు కాక, వారి అనుచర గనులు కూడా ఈ పథకంలో తీవ్ర అవినీతికి పాల్పడ్డారని చివరకు దళితులకు అందాల్సిన ప్రజా ధనాన్ని కాజేశారని, వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద ఉన్న అవినీతి ఎమ్మెల్యేల చిట్టాలను, మరియు వారి అనచరుల చిట్టాను బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లబ్దిదారుల ఎంపిక ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు చేతులలో పెట్టడం అవినీతికి మూల కారణమని, ఈ ఎంపిక విధానాన్ని తిరిగి అధికారులకు అప్పగించాలని, ప్రజా స్వామ్యానికి కలంకంగా మారిన అవినీతి ఎమ్మెల్యేలను వెంటనే భర్తరఫ్ చేయాలని అవినీతికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఎం. చిన్నికృష్ణ, శ్రీనివాస్, నాగస్వామిలు డిమాండ్ చేస్తున్నారు.

# సత్తుపల్లిలో ఐఎన్‌టియుసి ఆవిర్భావ వేడుకలు

*సత్తుపల్లి, మే 03, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సత్తుపల్లిలోని ఆ సంఘం యూనియన్ ఆఫీస్‌లో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ హాజరై జెండా ఎగురవేసి కార్మికులకు యూనియన్ కార్మికులకు ఆవిర్భావ దినోత్సవ వేడుకల విశిష్టతను వివరించారు అనంతరం సత్తుపల్లి జేవీఆర్ ఓసీ నందు గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పోటూరి మానవతారాయ్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనక్ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలో 76 సంవత్సరాల చరిత్ర గలిగిన ఐఎన్‌టియుసి సంఘంలో కార్మిక చట్టాలు మరియు విధానాల అభివృద్ధిలో ఈ సంఘం కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా రూ. 3 కోట్ల 36 లక్షల సభ్యత్వంతో పెద్ద కార్మిక సంఘంగా



అవతరించిందని, కార్మికుల హక్కుల కోసం అనేక ముఖ్యమైన పోరాటాలలో అగ్రగామిగా నిలిచిందని ఆయన అన్నారు. ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు టి. సంజీవరెడ్డి నాయకత్వంలో కార్మిక వర్గ ప్రజల కోసం ఐఎన్‌టియుసీ పోరాటంలో కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా కోట్లాది మంది కార్మికుల జీవితాలను మెరుగుపరిచిందని, కోవిడ్ మహమ్మారి ద్వారా ఎదురైన సవాళ్లను ఐఎన్‌యుటిసి కార్మిక లోకానికి చేసిన సేవ మరిచిపోలేనిదని జనక్ ప్రసాద్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ పోటూరి మానవతారాయ్, ఐఎన్‌టియుసి సెంట్రల్ కౌన్సిల్ సెక్రటరీ రావి నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ త్యాగరాజు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ డా. శంకర్ నాయక్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కె. అల్బట్, బ్రాంచ్ సెక్రటరీ కె. రాజేశ్వరరావు, సీతారంబరం, మహేశ్, ప్రసన్న, శంకర్, నాగభూషణం, భిక్షపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వదలని వానతో రైతుల్లో ఆందోళన.. మొలకెత్తుతున్న ధాన్యం..



*కల్లూరు, మే 3, ప్రభాతవార్త*

గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు కల్లూరు మండల పరిధిలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ప్రతి రోజు తడుస్తూ ఉండటం వలన మొలకెత్తుతున్నాయి. ఆరుగాలం కష్టపడి అమ్ముకునే సమయంలో ప్రతిఫలం లభించే కాలంలో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి లారీలు సరఫరా లేక మిల్లులు కొనుగోలు ఆలస్యంతో రైతుల లబోదిబోమంటున్నారు. ఎకరాకు రూ. 25 వేలు పెట్టుబడి పెట్టి పండిస్తే శ్రమ ఫలితం చేతికొచ్చే సమయంలో వర్షార్పణం కావడటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో దిగాలు పడుతున్నారు. మండల పరిధిలోని చిన్నకోరుకొండి, పోచవరం, పెద్దకోరుకొండి, చెన్నూరు, పుల్లయ్య బంజర్, బత్తులపల్లి, కొర్లగూడెం తదితర కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్ద కావడంతో రైతులు ఏమీ చేయలేని తోచని పరిస్థితిలో ఉన్నారు.

## ఘనంగా పునీత జోజప్ప దేవాలయ మహోత్సవం





*కల్లూరు, మే 3, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండిలో బుధవారం పునీత జోజప్ప దేవాలయం మహోత్సవాన్ని క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఖమ్మం అపోస్తులిక పీఠాధిపతి ఉడుముల బాల బోధిస్తూ ప్రతి ఒక్కరు దేవుని యొక్క అడుగుజాడల్లో ఆయన బోధించిన ప్రకారం ప్రతి ఒక్కరు క్రమ శిక్షణ పద్ధతిలో నడుచుకుంటే ఆధ్యాత్మికంగా బలపడతారని అన్నారు. క్రీస్తు భగవంతుడు మానవాళిరక్షణకై జన్మించి మానవాళి పాప పరిహారార్ధమై ఉత్థానుడైనాడని వివరించారు. భక్తి పరంగా కుటుంబాలు ఉండి బిడ్డలను క్రమశిక్షణ పద్ధతిలో నడిపించుకుని పిల్లలకు మంచి బంగారు బాటను తయారుచేయాలని కోరారు. ఈ ఉత్సవాలు గత మూడు రోజులుగా జరుగుతూ బుధవారంతో ముగిశాయి. ప్రత్యేకంగా బిడ్డలకు ఆధ్యాత్మికమైన శిక్షణా తరగతులు నిర్వహించారు. అనంతరం వివాహ వార్షికోత్సవాలు, షష్ఠిపూర్తిలను జరుపుకున్నారు. అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మత గురువులు ప్రొవిష్టియల్ మరియా జోజి, జోజిబాబు, నరేష్, ఆంధ్రా, తెలంగాణ మత గురువులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దకోరుకొండి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి, చిన్నకోరుకొండి, వెంకటాపురం తదితర గ్రామాల క్రైస్తవులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

*తల్లాడ, మే 3, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణ కోసం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్ కోరారు. బుధవారం మండల పరిధిలోని రేజర్ల, అంజనాపురం గ్రామాల్లో ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్‌రావుతో



కలిసి నిర్వహించిన కంటి వెలుగు ప్రారంభించిన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, పిహెచ్ఎన్. రాజేశ్వరి, వైస్ సర్పంచ్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న మత పెద్దలు

*తల్లాడ, మే 3, ప్రభాతవార్త*

తల్లాడకు చెందిన షేక్ జాని కుటుంబానికి ముస్లిం సేవా సమితి మత పెద్దలు అండగా నిలిచారు. కామెర్లతో బాధపడుతున్న నిరుపేద కుటుంబీకుడు జాని కుమారుడు నహీం వైద్య ఖర్చుల నిమిత్తం ముస్లిం సేవా సమితి మత పెద్దలు షేక్ కమల్, గాలిబ్, మస్తాన్, మజారు సహకారంతో ముస్లిం కుటుంబాల నుండి సేకరించిన రూ. 35 వేలను బుధవారంఆ కుటుంబానికి అందజేశారు. సహాయం చేయాలనుకున్న



దాతలు 9550207789 నెంబర్‌కు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నా, నిజాం, మెహరాజ్, బాబా, అల్తాఫ్, యాకూబ్, పాషా, జునేత్, మైబల్లి, మున్నా, షేక్ సైదా పాల్గొన్నారు.

# వచ్చే మే డే నాటికి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలి: తమ్మినేని



*నేలకొండపల్లి, మే 3 ప్రభాతవార్త:* వచ్చే మేడే నాటికి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపు నిచ్చారు. బుధవారం రాయగూడెం గ్రామంలో సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జండాను తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు. అంతకు ముందు గ్రామంలో ఎర్ర జండాలు చేతబట్టి సిపిఎం శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. ఈ సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కష్టజీవులు, కార్మికుల రక్తంలో నుంచి పుట్టిందే ఎర్ర జండాని పార్టీ కార్యాలయాలలో నాయకులు తీర్మానం చేసి రంగులతో అద్దింది కాదని ఆయనే చెప్పారు. బిజెపి ప్రభుత్వం కమ్యునిస్టు ఉద్యమాలతో సాధించిన అనేక హక్కులు, చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని ఆయన విమర్శించారు. అందులో భాగంగానే ఉపాధి హామీ పథకంకు భారీగా నిధులు తగ్గించిందని ఆయన చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతోందని ఆయన ఆరోపించారు. రాజకీయ లబ్ది కోసం కులం, మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆయన చెప్పారు. కమ్యునిస్టులు లేని చట్టసభలు దేవుడు లేని దేవాలయాలతో సమానమని ఆయన అన్నారు. రాష్ట్రంలో బిజెపి వ్యతిరేక శక్తులతో కల్సి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్, సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, డేగల వెంకటేశ్వరరావు, భూక్య కృష్ణ, మారుతి కొండలరావు, శీలం అప్పారావు, పెరుమాళ్ళు, లింగనబోయిన కొండలరావు, సురేష్, నర్సింహరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి: పువ్వాళ్ళ



*నేలకొండపల్లి, మే 3 ప్రభాతవార్త:* తడిసిన ధాన్యంను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. పంట తడిసిపోయి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20వేలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు. నేలకొండపల్లి సమీపంలోని బౌద్దస్తూపం వైపుకు వెళ్ళే రహదారి దగ్గర డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై బైటాయించి ధర్నా ఆందోళన నిర్వహించారు. అంతకు ముందు రహదారి పై రైతులు ఆరబోసిన తడిసిన ధాన్యం వారు పరిశీలించారు. ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి నెల రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయడం లేదని రైతులు చెప్పారు. రైతుల పట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమే కాని చేతల ప్రభుత్వం కాదని వారు దుయ్యబట్టారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు మొక్కుబడిగా మారాయని వారు విమర్శించారు. ప్రతి గింజను మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని వారు చెప్పారు. క్వింటా ధాన్యంలో తేమ తరుగు పేరుతో 5నుంచి 10కేజీల ధాన్యంను తగ్గించి రైతులను మిల్లర్లు దోపిడీ చేస్తున్నారని వారు తీవ్రంగా ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రెస్ నాయకులు చిట్టా సైదారెడ్డి, మాగం సైదులు, గండు జానయ్య, ఉన్నం వెంకటేశ్వర్లు, చిన్నానాయక్, యాకూబ్‌మియా, యువజన కాంగ్రెస్ నాయకులు పయిడిమర్రి అజయ్, బాలాజీ, హరి, సంతోష్, శశి, విజయ్,

# పంచాయతీ కార్యదర్శులు వినూత్న రీతిలో నిరసన



*నేలకొండపల్లి, మే 3 ప్రభాతవార్త:* జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షలో భాగంగా ఆరవ రోజైన బుధవారం మోకాళ్ళ పైన కూర్చుని ప్లేకార్డులు ప్రదర్శిస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. జేపిఎస్‌లను క్రమబద్దీకరించాలని, ఓపిఎస్‌లను జేపిఎస్‌లుగా మార్చి క్రమబద్ధీకరణ చేయాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేసారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నిరసన సమ్మె దీక్షలను కొనసాగిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు బైరం దినేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, రామారావు, ఎస్.కె.ఇబ్రహీం, వీరబాబు, మహేష్‌రెడ్డి, నాగరాజు, ఏ.ప్రసాద్, కే.నాగేశ్వరరావు, వి.గోపిక, జి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గౌడన్నలు



*ముదిగొండ, మే 3, ప్రభాతవార్త :* మంగళవారం సీఎం కేసీఆర్ డా॥ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించి రైతుభీమా తరహాలో గౌడన్నల కోసం గీత భీమా పథకం ద్వారా ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి మరణిస్తే భీమా కింద రూ. 5లక్షలు వారి బ్యాంక్ ఖాతాలో కుటుంబానికి నేరుగా చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియజేయడంతో ముదిగొండ మండల పరిధిలోని న్యాలక్ష్మీపురం గ్రామంలో కల్లు మండవ దగ్గర సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కల్లు గీత కార్మికులు, ఈ సందర్భంగా గౌడన్నలు మాట్లాడుతూ.... 50 సంవత్సరాలకే గీత కార్మికులకి పెన్షన్, ఎక్సైజ్ పన్ను మినహాయింపు, గీతన్నకు రూ. 5లక్షల భీమాఅందిస్తున్నదని గౌడ కులస్తులు సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో కుల వృత్తులకు జీవం పోస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి మండల ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు గౌడ్, న్యూ లక్ష్మీపురం (సువర్ణాపురం) గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం కుమారస్వామి గౌడ్, తుడుపునూరి నాథం, హైమావతి, అల్లాడి వెంకన్న, భారత రాష్ట్ర సమితి న్యాలక్ష్మీపురం గ్రామ శాఖ అధ్యక్షులు మోరం పాపారావు, కటకం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




## బొడ్రాయికి పొంగులేటి ప్రత్యేక పూజలు



*తిరుమలాయపాలెం, మే 3, ప్రభాతవార్త :* ప్రజలంతా అష్టశ్వర్యాలతో పాడిపంటలతో సిరి సంపదతతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. మండల పరిధిలోని గోల్ తండా గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. గోల్ తండా గ్రామ ప్రజలంతా పాడిపంటలు, అష్టశ్వర్యాలతో, సుఖశాంతులతో ఉండాలని అన్నారు. రానున్న రోజుల్లో మంచి రోజులు రాబోతున్నాయని అతి త్వరలో ప్రజల కష్టాలను తీర్చేందుకు రామబాణం వదులుతున్నానని అందరూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. మొదట గ్రామ సర్పంచ్ బానోత్ రంగాను గ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామస్తులు సహకారంతో ఆంజనేయస్వామి ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆయన అభినందించారు. మొదట పొంగులేటి కి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మద్దినేని బేబీ, స్వర్ణకుమారి, కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ, రామసాయం, నరేష్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బానోత్ రంగా, మాజీ సర్పంచ్ బానోత్ పంతులునాయక్, బానోత్ రమేస్, మాజీ సర్పంచ్ అనిల్, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కేసు నమోదుపై ఏసీపీ విచారణ



*తిరుమలాయపాలెం, మే 3, ప్రభాతవార్త :* మండల పరిధిలోని షాప్‌లో పనిచేస్తున్న వ్యక్తిగత సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు కాగా విచారణ నిమిత్తం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి పిండిప్రోలు గ్రామంలో పిటిషన్ దారిని విచారించారు. వేదులచెరువు గ్రామానికి చెందిన ఎడ్ల వెంకటేశ్వర్లు పిండిప్రోలు గ్రామంలోని పాపాయిగూడెం స్టేజి వద్ద బెల్ట్ షాపు నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వైన్ షాప్ లో పనిచేస్తున్న వ్యక్తిగత సిబ్బంది ఇటీవల బెల్ట్ షాపులో అక్రమ మద్యం విక్రయిస్తున్నావని షాపును చెక్ చేయాలని కోరగా అతని నిరాకరించడంతో దాడి చేశారని స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. గ్రామానికి చెందిన సోమనబోయిన మల్సూర్ చామకూరి శేఖర్‌పై కేసు నమోదు కాగా ఏసీపీ బస్వారెడ్డి ఎడ్ల వెంకటేశ్వర్లు సాక్షులను విచారించారు. ఆయన వెంట ఎస్సై వరాల శ్రీనివాస్, ఏఎస్ఐ రాఘవయ్య, కానిస్టేబుల్ హరికృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపిపై అవగాహన

*ముదిగొండ, మే 3, ప్రభాతవార్త :* మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజా ప్రతినిధులకు, ఉద్యోగులకు ఫిజియోథెరపి పై అవగాహన నిర్వహించారు. ఫిజియోథెరపి పై డా॥ రమేష్ మానసిక ప్రశాంతత కోసం చేయవల్సిన వ్యాయామం, తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎంపీవో పి సూర్యనారాయణ, మందారపు లక్ష్మీ, వెంకన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఖిల్లా జాఫర్ బావిని పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దాలి



## జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్

**ఖమ్మం,మే 03, ప్రభాతవార్త:** స్థానిక ఖిల్లాలోని జాఫర్ బావిని పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దనున్నట్లు జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ జాఫర్ బావి పూడికతీత పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఖిల్లా చరిత్ర, జాఫర్ బావి చరిత్ర అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెత్తా చెదారంతో బావి నిండి ఉన్నదని తొలగింపు పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూడిక తీతతో పాటు బావి పరిసరాలను సుంధరీకరణ పనులు చేపట్టాలన్నారు. కెమికల్, ట్రిట్మెంట్ చేపట్టాలన్నారు. పిచ్చి మొక్కలు, చెత్త తొలగించి లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. చుట్టుపక్కల నుంచి మురుగునీరు, చెత్తా చెదారం చర్యలు తీసుకోవడంతో పాటు సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రాంత సుందరీకరణ, అభివృద్ధి పట్ల ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. అలాగే పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు చేయాలన్నారు. గెజిట్ రికార్డుల ప్రకారం సర్వే చేపట్టి ఖిల్లా ప్రాంత రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం మున్సిపల్



కార్పొరేషన్ కాన్ఫెరెన్స్ హాల్లో అధికారులతో సమావేశమై చేపట్టాల్సిన చర్యల గురించి సమీక్షించారు. చారిత్రక ఆనవాళ్లకు ఎలాంటి విఘాతం కలగకుండా మున్సిపల్, పునరావస్తు, పర్యాటక శాఖల సమన్వయంతో ఖిల్లాను ఆహ్లాదకరమైన మంచి పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కమిషన్ ఆదర్స్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, పరావస్తుశాఖ సహాయ సంచాలకులు నర్సింగ్ నాయక్, మంగు నాయక్, జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, డిఇ. నవ్యజ్యోతి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, రెయిన్ వటర్ ప్రాజెక్టు ఆర్గనైజర్ ఫౌండర్ కల్పన,రమేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.










## పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు భార్యాభర్తలు

### - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వినీత్



**కొత్తగూడెం క్రైం, మే 3 - ప్రభాతవార్త:** నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన మడకం ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లా చింతల్నార్ పీఎస్ పెద్దబోడికెల్ పంచాయతీ భీమాపురం గ్రామానికి చెందిన మడకం సోనా, అతని భార్య మడకం జోగి అలియాస్ వెకో జోగి, అలియాస్ రాధ జిల్లా పోలీసులు 81 బెటాలియన్ సీఆర్‌పీఎఫన, 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయారు. ఈ మేరకు బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పీ వినీత్ వివరాలు వెల్లడించారు. మడకం సోనా 2015 సంవత్సరంలో నిషేదిత మావోయిస్టు పార్టీలో చేరి 3 సంవత్సరాల పాటు మావోయిస్టు పార్టీ 9వ ప్లాటూన్‌లో పనిచేశాడు. తరువాత నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీ పుల్లూరి ప్రసాదరావు అలియాసే చంద్రన్నకు గార్డుగా పనిచేశాడు. ప్రస్తుతం మడకం సోనా బీమాపురం గ్రామానికి డీఏకేఎంఎస్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నాడు. మడకం జోగి గతంలో నిషేదిత మావోయిస్టుపార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీ హరిభూషణ్‌కు గార్డుగా పనిచేశారు. రెండు సంవత్సరాల క్రితం మడకం సోనాను వివాహం చేసుకొని అతనితో పాటు జీవిస్తుంది. మావోయిస్టు పార్టీ పసలేని డొల్ల సిద్ధాంతాలు నచ్చక, అనాగరిక ఆలోచనలతో ఆదివాసీ ప్రజల పట్ల మావోయిస్టులు చేరస్తున్న తీరు పట్ల అసహనం చెంది వీరిద్దరు జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితాన్ని గడపటానికి పోలీసుల ఎదుట లొగిపోయినట్లు తెలిపారు. ఆపరేషన్ చేయూత కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తుందని, ఇటీవల జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ కార్యక్రమం గురించి తెలుసుకున్న మావోయిస్టు పార్టీ దళ సభ్యులు, నాయకులు బయటకు రావడానికి ప్రయత్నిస్తున్నారని, జిల్లాలో ఈకార్యక్రమం చేపట్టిన తర్వాత వారి కుటుంబ సభ్యుల కోరిక మేరకు గుంటూర్ రవి, సంగెపు మహేష్, సోడి రామలు పోలీసుల ఎదుట లొగిపోయి ప్రశాంత జీవనాన్ని గడుపుతున్నారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా కానీ, స్వయంగా కానీ తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద కానీ సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయే దళ సభ్యులకు జీవనోపాది, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఓఎస్డీ టి. సాయిమనోహర్, భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, 141 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ ధర్, అడిషనల్ కమాండెంట్ కమల్ వీర్ యాదవన, 81 బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ పీయూష్ తివారి, చర్ల సీఐ అశోక్‌లు పాల్గొన్నారు.



















